# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 8

సోమవారం, జూలై 24, 2023




## అనాథ పిల్లలకు అండగా

### 47వ పుట్టిన రోజున మంత్రి కేటీఆర్ వినూత్న నిర్ణయం



**హైదరాబాద్, జూలై 23 (వాయిస్ టుడే):** ప్రతి ఏటా తన పుట్టినరోజు సందర్భంగా వినూత్న సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు 47వ పుట్టినరోజు సందర్భంగా ఈ ఏడాది అర్థవంతంగా జరుపుకోవాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడాలో ఉన్న స్టేట్ హోమ్‌లోని అనాధ పిల్లలకు అండగా నిలవాలనుకుంటున్నట్లు ప్రకటించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 10, 12వ తరగతుల్లో ప్రతిభావంతులైన 47 మంది పిల్లలకు, ప్రొఫెషనల్ కోర్సుల నుంచి మరో 47 -2వ పేజీలో



## భారాసా.. రసాభాస

### బీఆర్ఎస్‌లో పెరుగుతున్న లుకలుకలు.. కేసులు పెట్టుకునే స్థాయికి నేతలు

### నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై నిలదీత.. రంగంలోకి అధినేత కేసీఆర్

*'మా పార్టీ ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ, కేసీఆర్ మాటను ఏ ఒక్క నేత కూడా జవదాటరు. మేమంతా అధినేత ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తాం' – సాధారణంగా అధికార బీఆర్ఎస్ నేతల నుంచి వినిపించే మాటలు. ప్రాంతీయ పార్టీలో ఇలాంటి పరిస్థితి నిజమే. – హైదరాబాద్*

**కానీ..**

గత కొన్ని రోజులుగా అధికార బీఆర్ఎస్ పార్టీలో పరిస్థితులు మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా పార్టీ పరువు పోయే విధంగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే స్థాయి నేతలు సైతం సవాళ్లు విసురుకునే స్థాయికి పరిస్థితులు చేరాయి. అంతేకాకుండా ఎమ్మెల్యేలపై కేసులు పెట్టుకునే పరిస్థితులు కూడా ఏర్పడడం గమనార్హం.

**అన్ని జిల్లాల్లోనూ:**

బీఆర్ఎస్‌లో నేతల కుమ్ములాటలు అన్ని జిల్లాల్లోనూ చోటు చేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ నుంచి భద్రాద్రి –కొత్తగూడెం వరకు ఏ జిల్లాలో చూసినా నేతల మధ్య విభేదాలు సర్వ సాధారణంగా మారాయి. ఎమ్మెల్యేల అనుచరులైతే ఒకింత ముందుకెళ్లి బాహాబాహీకి దిగుతుండడం గమనార్హం.

**వివాదాల్లో ఎమ్మెల్యేలు:**

బీఆర్ఎస్ పలువురు ఎమ్మెల్యేలు వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు పార్టీకి మరింత తలనొప్పిగా మారింది. దుర్గం చిన్నయ్య, రాజయ్య, కడియం శ్రీహరి, రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్ ఇలా పలువురు ఎమ్మెల్యేలు వివాదాలకు కారణమవుతున్న విషయం తెలిసిందే. దుర్గం చిన్నయ్య, రాజయ్యలపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం కూడా గమనార్హం. అయితే వీటిని ఏదో ఒక విధంగా కేటీఆర్ జోక్యంతో ముగింపు పలికినా.. పార్టీలో రోజుకో కొత్త సమస్య ఎమ్మెల్యేల రూపంలో వెంటాడుతోంది.

**తాజాగా.. మాగుంట**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివాదాలకు కారణమవుతున్నారని చెప్పడానికి తాజా నిదర్శనం.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఉదంతమే. బోనాల ఉత్సవాల విషయంలో ఒక ఫ్లెక్సీలో తమ ఫొటో చిన్నగా ఉందని.. దీనికి రావుల శ్రీధర్‌రెడ్డి కారణమని ఆయన ఉత్సవాల్లో పాల్గొనకుండానే వెళ్లిపోయారు. అంతేకాకుండా.. ఈ విషయంలో ఈ ఇద్దరు నేతల అనుచరుల మధ్య గొడవ కూడా జరిగింది. తాజాగా ఈ ఎపిసోడ్‌లో రావుల శ్రీధర్ రెడ్డిపై మహిళా కార్పొరేటర్ పోలీస్ కేసు కూడా నమోదు చేశారు. తనపై శ్రీధర్ రెడ్డి అనుచితంగా వ్యాఖ్యానించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ ఫిర్యాదు వెనుక జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేనే కథ నడిపించారనే వార్తలు వినిపిస్తున్నాయి. మినిస్టర్ క్వార్టర్స్, ఎమ్మెల్యే కాలనీ వంటి కీలక నివాస సముదాయాలున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందంటే.. జిల్లాల్లో పరిస్థితిని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదని విశ్లేషకులు అంటున్నారు.

అంతేకాకుండా.. మేడ్చల్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడే అజ్ఞాతంలోకి వెళ్లానని రియల్టర్ తిరుపతి రెడ్డి చెప్పడం, ఆ మేరకు కేసు నమోదు చేయం అధికార ఎమ్మెల్యేల ఆగడాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**టికెట్లు ఇవ్వద్దంటూ నిరసనలు:**

ఇదిలా ఉంటే.. తమ నియోజకవర్గాల్లో సిటింగ్‌లకు టికెట్లు ఇవ్వద్దంటూ.. పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులు ఆందోళన చేస్తుండడం గమనార్హం. దీనికి వరంగల్ జిల్లా వర్ధన్నపేట వివాదానేన్న తాజా - 2వ పేజీలో



## వీఆర్ఏ వ్యవస్థ రద్దు

**మరో కీలక నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్**

**వారంతా రెవెన్యూ శాఖలోనే క్రమబద్ధీకరణ**

**ఆ తర్వాత ఇతర శాఖల్లో సర్దుబాటు**

**విద్యార్హతల ఆధారంగా 20,555 మందికి పోస్టింగ్‌లు**

**ఉన్నత చదువులు చదివినవారికి ప్రమోషన్లకు అనుగుణమైన పోస్టులు**

**61 ఏళ్లు నిండిన/ చనిపోయిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు.. ఉన్నత స్థాయి సమీక్షలో నిర్ణయం**

**సోమవారమే ఉత్తర్వులు ఇవ్వాలని సీఎం ఆదేశం**

**హైదరాబాద్:** నీరటి, మస్కూరు, లష్కర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలవబడుతూ భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలుగా పనిచేస్తున్న సిబ్బందిని రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరిస్తామన్నారు. తర్వాత మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సుల మేరకు వీఆర్ఏలను అర్హతల ఆధారంగా పురపాలక, మిషన్ భగీరథ, నీటిపారుదల తదితర శాఖల్లో సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారమే జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. వీఆర్ఏల క్రమబద్ధీకరణ అంశంపై ఆదివారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం కేసీఆర్ ఈ మేరకు నిర్ణయం -2వ పేజీలో

## మైనార్టీలకూ 'లక్ష'ణమైన పథకం

**హైదరాబాద్:** మైనార్టీల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం 'లక్ష'ణమైన పథకాన్ని ప్రకటించింది. స్వయం ఉపాధి పొందుతున్న, ఉపాధికి ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి రూ.లక్ష ఆర్థిక సాయం పథకం ఒకింత ఊతమివ్వనుంది. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను నిర్ధారించి సాయం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి -2లో

## పొన్నంకే ఎందుకు అన్యాయం?

**కొందరు నేతలు కుట్ర చేస్తున్నారు**

**గాంధీభవన్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అనుచరుల ఆందోళన**

**మంచి హోదా ఇస్తామని ఠాక్రే హామీ**

**హైదరాబాద్:** మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ కమిటీలోనూ స్థానం కల్పించకుండా అవమాన పరుస్తున్నారంటూ ఆయన అనుచరులు ఆదివారం గాంధీభవన్‌లో ఆందోళన కు దిగారు. ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీకి సేవ చేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలకం గా పాల్గొన్న ప్రభాకర్‌కే ఎందుకు -2వ పేజీలో

## టీఆర్టీ నోటిఫికేషన్ కోసం 48 గంటల దీక్ష చేస్తా

**పాఠశాలల నిర్వహణలో ఏపీ సీఎంను చూసి కేసీఆర్ నేర్చుకోవాలి: కోమటిరెడ్డి**

**హైదరాబాద్:** కోచింగులు తీసుకుని ఉపాధ్యాయ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్న టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ) అభ్యర్థుల పక్షాన ముందుండి పోరాడుతానని, టీఆర్టీ నోటిఫికేషన్ కోసం ఇందిరాపార్కు వద్ద 48 గంటల దీక్ష చేస్తానని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఈ నాలుగు నెలల్లో కేసీఆర్ నోటిఫికేషన్ ఇవ్వకపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే నోటిఫికేషన్ ఇప్పిస్తానని, ఒకవేళ -2వ పేజీలో

## డిక్లరేషన్లు.. బస్సు యాత్ర.. సభలు

**టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో త్రిముఖ వ్యూహంపై చర్చ**

**బస్సు యాత్ర తేదీలు, రూట్ ఖరారుపై సబ్ కమిటీ**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమేం చేస్తుందన్న దానిపై విస్తృత ప్రచారం**

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా డిక్లరేషన్ల కోసం మరో సబ్ కమిటీ**

**30న కొల్లాపూర్‌లో ప్రియాంక సభ..**

**ఆగస్టు 15న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గర్జన**

**మిషన్ -2023 పేరుతో ప్రజెంటేషన్ ఇచ్చిన సునీల్ కనుగోలు**

**హైదరాబాద్, జూలై 23 (వాయిస్ టుడే)**




మరికొన్ని నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తోంది. వివిధ వర్గాల వారీగా హామీలతో డిక్లరేషన్ల ప్రకటన.. బస్సు యాత్ర ద్వారా కాంగ్రెస్ నేతల్లో ఐక్యతను చాటడం.. సభలు, సమావేశాల ద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా కార్యక్రమాలను సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే అధ్యక్షతన గాంధీభవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా నేతలు పలు కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను, బీజేపీ– బీఆర్ఎస్ మధ్య స్నేహాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగట్టడంతోపాటు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏయే వర్గాల కు ఎలా లబ్ధి చేకూరుస్తుందన్న దానిపై విస్తృత ప్రచారం కల్పించాలని తీర్మా నించారు. దీనిపై ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించాలని, కర్ణాటక తరహాలో ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇక మణిపూర్‌లో జరిగిన దారుణ ఘటనలను ఖండిస్తూ.. ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సస్పెండ్ చేయాలన్న డిమాండ్‌తో తీర్మానం చేశారు.

**ఆగస్టు 15 నుంచి బస్సు యాత్ర!**

ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్త బస్సుయాత్రపై కాంగ్రెస్ నేతలు చర్చించారు. వీలున్నంత త్వరగా బస్సు యాత్ర చేపట్టాలని, ఆగస్టు 15 నుంచి మొదలుపెడితే బాగుంటుందని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. మరికొందరు నేతలూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. దీనితో బస్సు యాత్రను ఎప్పుడు మొదలుపెట్టాలి, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు, ఎవరెవరి ఆధ్వర్యంలో చేపట్టాలన్న దానిపై చర్చించి, నిర్ణయం తీసుకునేందుకు సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని భేటీలో నిర్ణయించారు. సబ్ కమిటీ గతంలో జరిగిన బస్సుయాత్రలపై అధ్యయనం చేసి ప్రతిపాదనలు, సూచనలు చేయాలని.. ఆ తర్వాత రూట్‌మ్యాప్ ఖరారు చేద్దామని తీర్మానించారు.

**డిక్లరేషన్లపైనా సబ్ కమిటీ**

రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళల కోసం డిక్లరేషన్లను -2వ పేజీలో



## కార్మికలోకం బుద్ధి చెప్పాలి

**కార్మిక, ఉద్యోగ కాంగ్రెస్ సమావేశంలో సీఎల్పీ నేత భట్టి**

**హైదరాబాద్:** రాష్ట్రంలోని ఫ్యూడల్, కేంద్రంలోని కేపిటలిస్టు ప్రభుత్వాల కుట్రలో కార్మికులు పడొద్దని కాంగ్రెస్ శాసనసభాపక్షం(సీఎల్పీ) నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హక్కులను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పేందుకు కార్మికలోకం సిద్ధం కావాలని కోరారు. ఆదివారం ఇక్కడి గాంధీభవన్‌లో అసంఘటిత కార్మిక, ఉద్యోగ కాంగ్రెస్ (కేకేసీ) రాష్ట్ర చైర్మన్ సమీర్ కౌశల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో -2లో

## 25న డబుల్ ఇళ్ల కోసం ధర్నా

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. ప్రజా సమస్యలపై వరుస ఆందోళనలు**



**కాచిగూడ/హైదరాబాద్:** పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం బర్కత్‌పురాలోని బీజేపీ నగర కార్యాలయంలో పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరంకుశ కేసీఆర్‌ను గద్దె దించడం, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు సాధించడం కోసం ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ -2వ పేజీలో

## తొమ్మిదేళ్లుగా ఆత్మగౌరవం కోల్పోతోంది

**రేపటి తెలంగాణ ఆకాంక్షల వేదిక సదస్సులో బీజేపీ నేత ఈటల రాజేందర్**



**హైదరాబాద్:** తెలంగాణ అన్నివర్గాల భాగస్వామ్యం తో ఏర్పడిందని, తొమ్మిదేళ్లుగా ప్రజలు మోసగించ బడుతూ, ఆత్మగౌరవం కోల్పోయారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం జలవిహార్‌లో రేపటి తెలంగాణ ఆకాంక్షల వేదిక అధ్యక్షతన జరిగిన మేధావుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో యూని వర్సిటీలను నిర్వీర్యం చేశారని, ప్రైవేట్ వర్సిటీలను ఏర్పాటు చేసి పేదలకు ఉన్నతవిద్య దూరం చేశారని చెప్పారు. ముప్పైమంది విద్యార్థులకు ఒక టీచర్ పేరుతో దాదాపుగా -2వ పేజీలో



## రాగద్వేషాలకు అతీతంగా తీర్పులిస్తా..

**హైకోర్టు సీజేగా జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం ప్రమాణం చేయించిన గవర్నర్**

**తమిళిసై.. పాల్గొన్న సీఎం కేసీఆర్, న్యాయమూర్తులు, మంత్రులు**

**హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం స్వీకారం చేశారు. రాగద్వేషాలకు అతీతంగా నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తిస్తూ తీర్పులు వెలువరిస్తానని ప్రమాణం చేశారు. ఆదివారం రాజ్‌భవన్‌లో ఆయనతో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించారు. అనంతరం గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్ ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. సీఎస్ శాంతికుమారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, జస్టిస్ అలోక్ నియామకంపై రాష్ట్రపతి జారీ చేసిన వారెంట్‌ను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సుజన చదివి వినిపించారు. ఆ వారెంట్‌ను జస్టిస్ అలోక్‌కు గవర్నర్ అందజేశారు. తర్వాత తెలంగాణ హైకోర్టు 6వ ప్రధాన -2వ పేజీలో

## కార్మికలోకం బుద్ధి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రూ.10 వేల కోట్ల సెస్ నిధులను కార్మికుల కోసం ఖర్చు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, ఔట్‌సోర్సింగ్ విధానంలో కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి కార్మికులు గుణపాఠం చెప్పాలని భట్టి కోరారు. త్వరలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం వేదికపైకి తమను ఆహ్వానించలేదంటూ ఐఎన్‌టీయూసీ నేతలు ఆందోళనకు దిగారు. వీరికి సర్దిచెప్పి సమావేశాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, కేకేసీ చైర్మన్ డాక్టర్ ఉదిత్‌రాజ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఠాక్రేను కార్మికనేతలు కలిసి వినతిపత్రం అందజేశారు.

## రాగద్వేషాలకు అతీతంగా తీర్పులిస్తా..

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తిగా ఆయన దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ అలోక్ కుటుంబసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**27 మంది న్యాయమూర్తులు :** హైకోర్టులో ప్రస్తుతం సీజేతో కలిపి న్యాయమూర్తుల సంఖ్య 27కు చేరింది. ఏపీ నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ కన్నెగంటి లలిత కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయిన విషయం తెలిసిందే. అలాగే ఛత్తీస్‌గఢ్‌కు చెందిన న్యాయ మూర్తి జస్టిస్ సామ్ కోషీ తెలంగాణ హైకోర్టుకు బదిలీపై రానున్నా రు. ఒకరు రావడం.. ఒకరు వెళ్లడం.. జరిగినా సంఖ్య మాత్రం 27గానే ఉంటుంది. ఇక కొత్తగా కొలీజియం సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపితే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## పొన్నంకే ఎందుకు న్యాయం?



(మొదటి పేజీ తరువాయి)

అన్యాయం చేస్తున్నారని నిలదీశారు. పదవులు రాకుండా జిల్లాకు చెందిన కొందరు సీనియర్ నేతలు, రాష్ట్ర స్థాయిలో మరికొందరు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల ఏఐసీసీ నియమించిన ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ)లో పొన్నంకు స్థానం కల్పించనందుకు నిరసనగా గాంధీభవన్‌కు వచ్చిన ఆయన అనుచరులు రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన నేతలను కూడా అడ్డుకునే యత్నం చేశారు.

# భారాస.. రసాభాస

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనంగా పేర్కొనొచ్చు. ఇక్కడి నుంచి రెండు సార్లు పోటీ చేసి హ్యాట్రిక్ విజయం కోసం ఎదురు చూస్తున్న ఆరూరి రమేశ్ పట్ల పార్టీ వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఆయను టికెట్ ఇస్తే ఓడించడం ఖాయమని.. ఆయనకు బదులు ఎవరికి ఇచ్చినా గెలిపిస్తామని స్థానిక నేతలు తెగేసి చెప్పారు. ఈ విషయంలో యర్రబల్లి దయాకర్ రావు చేసిన రాయబారం కూడా సఫలం కావకపోవడంతో అధిష్టానం వర్గాలు ఆలోచనలో పడ్డాయి.

అదే విధంగా పరకాల నియోజకవర్గంలోనూ సిటింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి టికెట్ ఇవ్వద్దంటూ అక్కడి స్థానిక నేతలు భీష్మించుకున్నారు. ఆయనకు బదులు వేరే వారికి ముఖ్యంగా నాగుర్లకు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు.

### రెడ్యానాయక్ నిరంతరం సెగ:

ఇక మరో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు నిరంతరం.. నిరసన సెగ తగులుతూనే ఉంది. ఆయన నియోజకవర్గంలో ఎప్పుడు పర్యటించినా.. ఆయన వైరి వర్గం నేతలు ఆయన్ను ఘెరావ్ చేయడం, ఆయన కార్యక్రమాలను అడ్డుకోవడం పరిపాటిగా మారింది. ఈ విషయంలో మంత్రి సత్యవతి రాథోడ్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఆరోపణలు వీటిపైనే

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వస్తున్న ఆరోపణలను పరిశీలిస్తే అధిక శాతం ఆరోపణలు భూ కబ్జాలు, వ్యతిరేక వర్గం వారిపై అక్రమ కేసులు పెట్టించడం, ఇతర పార్టీల నాయకులతో కలిసి వ్యాపారాలు చేస్తున్నారనే ఆరోపణలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. దీంతో ఇలాంటి ఎమ్మెల్యేలకు టికెట్ ఇస్తే మళ్లీ గెలుపు అవకాశాలు తక్కువనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### రంగంలోకి అధినేత

ఈ పరిణామాలన్నిటి నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ క్రమంలో జిల్లాల వారీగా ప్రగతి నివేదికలు తెప్పించుకోవడమే కాకుండా ఆయా జిల్లాల నేతలతో చర్చలు సాగించినట్లు కూడా తెలుస్తోంది. నియోజకవర్గాల్లో నేతల మధ్య సమన్వయ లోపానికి కారణాలను కూడా మంత్రుల ద్వారా తెలుసుకున్నట్లు సమాచారం. వీరు కూడా ఎమ్మెల్యేల ఒంటెత్తు పోకడలే పార్టీలో అసమ్మతికి కారణమవుతున్నాయని చెప్పారని తెలుస్తోంది. దీంతో పార్టీకి నమ్మకంగా ఉంటూ వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను వదులుకోలేని గులాబీ బాస్‌కు వారికి బదులు వేరే వారికి టికెట్ కేటాయించి.. వారిని ప్రభుత్వం ఏర్పడ్డాక సముచిత స్థానం కల్పించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**మొత్తంమీద ఎంతో క్రమశిక్షణ గల పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్‌లో కుమ్ములాటలు, అవి అధినేత వద్ద వరకు వెళ్లడం.. ప్రత్యర్థులకు ఆయుధంగా మారుతున్నాయి. వీటిని తమకు అనుకూలంగా మలచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరదీసి భారీగా చేరికలకు రంగం సిద్ధం చేస్తోంది. దీంతో.. హ్యాట్రిక్ విజయంపై గురి పెట్టిన బీఆర్ఎస్ నేతల్లో ఒకింత గుబులు మొదలైందనే వార్తలు వినిపిస్తున్నాయి.**

# డిక్లరేషన్లు.. బస్సు యాత్ర.. సభలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించేందుకు నిపుణులు, మేధావులు, పార్టీ నేతలతో ఓ కమిటీ వేయాలని కాంగ్రెస్ పీఏసీ నిర్ణయించింది. రెండు రోజుల్లో ఈ కమిటీని ఏర్పాటు చేయాలని, పార్టీ అధికారంలోకి వస్తే ఆయా వర్గాల కోసం ఏం చేస్తామన్న దానిపై ఈ కమిటీ సూచనలు చేయాలని నిర్ణయించారు.

### ప్రియాంకా గాంధీతో సభ

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఈ నెల 30న కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని.. ఆ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని భేటీలో నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఇప్పటికే ఏఐసీసీ అనుమతి కూడా లభించినందున సభ ఏర్పాట్లపైనా చర్చించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గర్జన పేరుతో ఆగస్టు 15న బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించాలని.. ఆ వేదికపైనే ఆయా వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందన్న డిక్లరేషన్లు ప్రకటించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీనియర్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, మధుయాష్కీగౌడ్, షబ్బీర్‌అలీ, దామోదర రాజనర్సింహ, జీవన్‌రెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, జానారెడ్డి, రేణుకాచౌదరి, సంపత్‌కుమార్, శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, బలరాం నాయక్, చిన్నారెడ్డి, పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు తదితరులు పాల్గొన్నారు.

### 85 చోట్ల బలంగా.. ఎక్కడెక్కడ ఎలా?

పీఏసీ భేటీలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు 'మిషన్-2023' పేరుతో సుదీర్ఘంగా ఓ ప్రజెంటేషన్ ఇచ్చారు. చాలా నియోజకవర్గాల్లో పార్టీ బలంగా ఉన్నప్పటికీ, కొన్నిచోట్ల అనివార్య బలహీనతలు పార్టీని వెంటాడుతున్నాయని స్పష్టం చేశారు. లోక్‌సభ నియోజకవర్గాలు, వాటి పరిధిలోని అసెంబ్లీ స్థానాల ప్రాతిపదికన పార్టీ పరిస్థితిని వివరించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో 12 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఉన్న 85 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పరిస్థితి బాగానే ఉందని.. కానీ హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, ఆదిలాబాద్, నిజామాబాద్ లోక్‌సభ స్థానాల్లో చాలాచోట్ల కనీస పోటీ ఇచ్చే స్థితిలో కూడా పార్టీ లేదని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గాలకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పార్టీ తరఫున ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన పలు అంశాలను ఆయన సూచించగా.. వాటిపై ప్రచార కమిటీలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని పీఏసీ భేటీ నిర్ణయించింది. ఇక భేటీలో మాజీ ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్న నేతలకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, పార్టీ నేతలతో మర్యాదగా నడుచుకోవాల్సిన కొందరు కనీసం తమ ఫోన్లు ఎత్తడం లేదని పేర్కొన్నట్టు తెలిసింది. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. పార్టీ పక్షాన ప్రజలకు హామీలివ్వడంతోపాటు గత తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అన్యాయాలను ప్రజలకు వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రానున్న 100రోజుల పాటు పార్టీ కేడర్ పూర్తిగా ప్రజల్లోనే ఉండేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ సీట్లను బీసీలకు ఇచ్చేలా ప్లాన్ చేయాలని సూచించినట్టు తెలిసింది. వీరితోపాటు ఇతర నేతలు ప్రస్తావించిన పలు అంశాలపైనా పీఏసీ సమావేశంలో చర్చించారు.

### బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడతాం: మధుయాష్కీ, షబ్బీర్‌అలీ

పీఏసీ సమావేశం అనంతరం ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, పీఏసీ కన్వీనర్ షబ్బీర్‌అలీ మీడియాతో మాట్లాడారు. సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను వెల్లడించారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయా వర్గాలకు న్యాయం చేస్తామని చెప్పారు. చేయూత పేరుతో తాము ప్రకటించిన రూ.4వేల పింఛన్ హామీ ఇప్పుడే ప్రభావం చూపిస్తోందని.. తమ హామీని చూసి రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.4,016 పింఛన్‌ను అమల్లోకి తెచ్చిం దని చెప్పారు. ఇక షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. ఇతర పార్టీల నేతల చేరికలపై పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, వాటిపై పార్టీలో అంతర్గతంగా మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని చెప్పారు.

# 25న డబుల్ ఇళ్ల కోసం ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

వద్ద దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేయనిపక్షంలో బీజేపీ పెద్దఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మర్రి శశిధర్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, శ్యామ్‌సుందర్ గౌడ్, నాగూరావు నామాజీ, కేశబోయిన శ్రీధర్, కార్పొరేటర్లు అమృత, కన్నె ఉమారమేశ్ యాదవ్, దీపిక తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా డబుల్ ఇళ్ల అంశంపైనే కిషన్‌రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పార్టీ కోర్ కమిటీ సభ్యులతో కూడా సమావేశమయ్యారు. ఈనెల 25న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాకు ఒక్కో జిల్లానుంచి ఐదువేల మందికి తగ్గకుండా జనాన్ని తరలించాలని నిర్ణయించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో నిర్మించిన ఇళ్లను ఇవ్వాలనుకోడం సరికాదని, ముందుగా అక్కడి స్థానికులకే ఇళ్లు కేటాయించాలని, తర్వాతే ఇతర ప్రాంతవాసులకు ఇవ్వాలనే డిమాండ్‌ను తెరపైకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇళ్ల సమస్యపై ఆందోళన తర్వాత రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు వంటి అంశాలపై కూడా వరుస ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# తొమ్మిదేళ్లుగా ఆత్మగౌరవం కోల్పోతోంది

(మొదటి పేజీ తరువాయి)

ఎనిమిదివేల స్కూళ్లను మూసివేశారని, పీహెచ్‌డీ చేసినవారు రూ.5వేలకు పనిచేస్తున్నారని, ఈ పరిస్థితులను చూస్తే రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దళితబంధు, బీసీలకు లక్ష రూపాయల సహాయం ఓట్ల కోసమేనని, కేసీఆర్‌కు కుర్చీ మీద ఉన్న ప్రేమ, ప్రజల మీద లేదని, పుట్టిన పిల్లలమీద రూ.1.25 లక్షల అప్పు చేసిపెట్టారని చెప్పారు. వచ్చే నెల 6న అన్నివర్గాల సమస్యలను పుస్తకం రూపంలో విడుదల చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ కృష్ణప్రసాద్, జస్టిస్ నరసింహారెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారులు రత్నప్రభ, తేజావత్ రామచంద్రుడు, మాజీ ఐపీఎస్ అధికారులు అరవింద్‌రావు, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ప్రతినిధి పేరాల శేఖర్‌రావు, తుర్క నరసింహ, అశ్వత్థామరెడ్డి, విఠల్, ప్రొఫెసర్ గాలి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకూ 'లక్ష'ణమైన పథకం



(మొదటి పేజీ తరువాయి)

సయ్యద్ ఒమర్ జలీల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పథకం కింద క్షేత్రస్థాయి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, నిబంధనలకు అనుగుణంగా అర్హతలను నిర్ధారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆ నిబంధనలే అమలు: ప్రభుత్వం గత నెలలో వెనుకబడిన తరగతుల్లోని కులవృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టింది. లబ్ధిదారుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించింది. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కొన్ని నిబంధనలు విధించింది. దరఖాస్తులను పరిశీలించి అర్హతలను నిర్ధారించి లబ్ధిదారులకు రూ.లక్ష చెక్కులు ఇస్తోంది. మైనార్టీలకు ఆర్థిక సాయం పథకానికి సైతం ఇవే నిబంధనలు వర్తిస్తాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తారు. 2022-23 సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఈ పథకం కింద పరిశీలిస్తారు. వీటినే 2023-24 ఆర్థిక సాయం కింద మార్పు చేసి అర్హతల మేరకు తెలంగాణ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సాయమందిస్తారు. క్రిస్టియన్లకు సంబంధించి తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి అర్హతలను నిర్ధారిస్తారు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తుకు మాత్రమే ఆర్థిక సాయాన్ని అందిస్తారు. దరఖాస్తుదారుల వయసు 2023 జూన్ 2 నాటికి 21 ఏళ్ల నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీస్థాయిలోనే అర్హుల ఎంపిక జరుగుతుంది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారు. జిల్లా ఇంచార్జి మంత్రి అనుమతితో కలెక్టర్ జాబితాను ఖరారు చేస్తారు. అర్హుల జాబితాను టీఎస్ఎంఎఫ్‌సీ వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు.

## అనాథ పిల్లలకు అండగా

(మొదటి పేజీ తరువాయి)

మంది పిల్లలకు వ్యక్తిగతంగా అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ విద్యార్థులందరికీ ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందిస్తానని తెలిపారు. వారి బంగారు భవిష్యత్‌కై బెస్ట్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా రెండేండ్ల పాటు అత్యుత్తమ కోచింగ్ ఇప్పిస్తానని స్పష్టం చేశారు. కాగా, తన పుట్టినరోజు సందర్భంగా ఎవరికి తోచిన మార్గంలో వారు అనాథ పిల్లలకు సహాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరుతున్నానని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

### నేడు వెయ్యిమంది రక్తదానం

మంత్రి కేటీఆర్ 47వ జన్మదినం సందర్భంగా సో మవారం ఖాజాగూడలోని దివ్యశ్రీ ఎన్ఎస్ఎల్ ఐటీ పార్క్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఐటి టవర్లలో పనిచేసే దాదాపు 1000 మంది టెక్కీలు రక్తదానం ఇవ్వనున్నారు.

## టీఆర్టీ నోటిఫికేషన్ కోసం ౦ 48 గంటల దీక్ష చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పించలేకపోతే తెలంగాణ కోసం రాజీనామా చేసినట్టు టీఆర్టీ అభ్యర్థుల కోసం తన పదవికి రాజీనామా చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని కోమటిరెడ్డి నివాసంలో పలువురు టీఆర్టీ అభ్యర్థులు ఆయన్ను కలిసి తమ ఆవేదనను వెలిబుచ్చారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# వీఆర్ఏ వ్యవస్థ రద్దు



(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నట్టు సీఎం కార్యాలయం ప్రకటించింది.

### వీఆర్ఏ వృత్తికి ప్రాధాన్యత తగ్గింది

సమీక్ష సందర్భంగా.. సామాజిక పరిణామ క్రమంలో మార్పులకు అనుగుణంగా, ప్రజల అవసరాలను అనుసరించి పాలకులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కాలానుగుణంగా కనుమరుగవుతున్న వృత్తుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని.. ఈ క్రమంలోనే వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. "వ్యవసాయం అభివృద్ధి చెంది సాగునీటి విధానం అమల్లోకి వచ్చినకాలంలో గ్రామాల్లో నీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం, గ్రామ రెవెన్యూ, ఇతర విభాగాల అవసరాల కోసం ఏర్పాటైన గ్రామ సహాయకుల వ్యవస్థ తర్వాత వీఆర్ఏలుగా రూపాంతరం చెందింది. తరతరాలుగా సామాజిక సేవ చేస్తున్న వీఆర్ఏల త్యాగపూరిత సేవ గొప్పది. నేటి మారిన పరిస్థితుల్లో వీఆర్ఏ వృత్తికి ప్రాధాన్యత తగ్గింది. ఈ నేపథ్యంలో వారిని రెవెన్యూ శాఖలో క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకుంటున్నాం.." అని సీఎం కేసీఆర్ తెలిపారు. అట్టడుగు స్థాయి నుంచి త్యాగాలు, శ్రమతో సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న వారిపట్ల తమ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి, నిర్ణయాలు తీసుకుం టుందని పేర్కొన్నారు. పలుమార్లు ఎవరూ అడగకుండానే ఉద్యోగ వర్గాలకు జీతాలు పెంచి వారి సంక్షేమానికి పాటుపడ్డామని వివరించారు.

### విద్యార్హతల ఆధారంగా పోస్టులు

రాష్ట్రంలో 20,555 మంది వీఆర్ఏలు పనిచేస్తున్నారని.. వారిలో నిరక్షరాస్యులతోపాటు ఏడో తరగతి, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదివినవారూ ఉన్నారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఈ క్రమంలో వారి విద్యార్హతను బట్టి ప్రభుత్వం ఉద్యోగ కేటగిరీలను నిర్ధారిస్తుందని.. నిబంధనలకు అనుగుణంగా ఆయా శాఖల్లో భర్తీ చేస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ప్రమోషన్లకు అర్హులైన వారిని అందుకు అనుగుణమైన పోస్టుల్లో నియమిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానా లను వెంటనే ఖరారు చేయాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను ఆదేశించారు.

కారుణ్య నియామకాలు కూడా..

61 ఏళ్ల వయసుపైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. దీనితోపాటు 61 ఏళ్లలోపు వయసు ఉండి 2014 జూన్ 2న తర్వాత ఏదైనా కారణంతో మరణించిన వీఆర్ఏల వారసులకు కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. చనిపోయిన వీఆర్ఏల వారసులు, వారి విద్యార్హతల వివరాలను త్వరగా సేకరించాలని అధికారులకు, వీఆర్ఏల జేఏసీ నేతలకు సూచించారు. వారిని అర్హతలు, ప్రభుత్వ నిబంధనల మేరకు వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

### సామాజిక వివక్ష నుంచి విముక్తినిచ్చారు: వీఆర్ఏ జేఏసీ

మస్కూరు వంటి పేర్లతో తరతరాలుగా ఎదుర్కొన్న సామాజిక వివక్ష నుంచి విముక్తి కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించడం ద్వారా సీఎం కేసీఆర్ వీఆర్ఏల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని వీఆర్ఏ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తమకు పేస్కేల్ వర్తింపజేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జలమండలి ఉద్యోగులకు 30% పీఆర్‌సీ

### సీఎం కేసీఆర్ నిర్ణయం

**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజి బోర్డు (జలమండలి)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 30 శాతం వేతన సవరణ అమలు చేస్తూ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నిర్ణయం తీసుకున్నారు. తద్వారా దాదాపు నాలుగు వేల మంది వాటర్ బోర్డు ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. మెట్రో వాటర్‌వర్క్స్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, ఇతర నేతలు సీఎం కేసీఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు.




# మున్నూరు కాపు యూత్ అన్ని రంగాల్లో రాణించలి: కొత్త లక్ష్మణ్ పటేల్





సోమాజిగూడ (వాయిస్ టుడే) : మున్నూరు కాపు యూత్ అన్ని రంగాల్లో రాణించి భావితరాలకు ఆదర్శంగా నిలువాలని పటేల్ యూత్ తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ పిలుపునిచ్చారు. పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర 119 నియోజక వర్గాల 33 జిల్లా కన్వనర్ ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 22 శాతానికి పైగా ఉన్న మున్నూరు కాపుల్లో అత్యధిక శాతం యువత ఉన్నారని తెలిపారు.మున్నూరు కాపు లలో నిరుద్యోగులు ఎక్కువ గా ఉన్నారని ఈ సమస్యను పరిష్కరించేందుకు కోసం స్కిల్ డెవలప్మెంట్ పెంచేందుకు, నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు తగిన సలహాలు అందించడం కోసం ఈ పటేల్ యూత్ ఫోర్స్ ప్రారంభించాం .మరియు విద్యాపరంగా మరింత రాణించాలని, మారుతున్న కాలానుగుణంగా వృత్తి నైపుణ్యాలు పెంచుకొని ఇతరులకు ఉపాధి చూపించే స్థాయికి ఎదగాలన్నారు. మున్నూరుకాపు యువత రాజకీయాలకు అతీతంగా ఉండాలని, ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే పేద విద్యార్థుల కోసం గ్రేటర్ బాలబాలికల హాస్టల్ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని, రెండెకరాల స్థలం రూ. 5 కోట్లు నిధులు కేటాయించాలని, అలాగే ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో యువత చురుగ్గా ఉండాలని, 119 నియోజకవర్గాల్లో వేలాది మందితో వాట్సాప్ గ్రూప్లను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని గ్రామ గ్రామాన యూత్ ఫోర్స్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టి, నెల రోజుల్లో లక్ష సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం బాలబాలికల హాస్టల్ సాధన, లక్ష సభ్యత్వ నమోదు, గ్రామ గ్రామాన కమిటీలు వేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా ఐటీ, స్పోర్ట్స్, గర్ల్స్ విభాగాలకు రాష్ట్ర కన్వీనర్లను ప్రకటించారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు బండి పద్మ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పెరుక రమేశ్ పటేల్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం హైదరాబాద్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పగడాల అరుణ్ కుమార్, వెంకట్ దాదె, ఎ సీనియర్ జర్నలిస్టు యోగేశ్వర్ రావు, యూత్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్లు ఎర్రం తేజ టేల్, అభిషేక్ పటేల్, గజేంద్ర పటేల్, సాయిచరణ్ పటేల్, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత సాయి దీపక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్

నాంపల్లి జులై 23 (వాయిస్ టుడే) హైదరాబాద్ కింగ్ కోఠి కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో యాకత్ పురా లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నిరుపేదల కోసం ఆస్పత్రి సహకారంతో గుండె, ఎముకల, బీపీ , షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి కొత్త టెక్నాలజీతో రోబోటిక్ వైద్యాన్ని తీసుకొచ్చామని ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. ఆదిత్య తెలిపారు. అలాగే పని ఒత్తిడి , సరైన వ్యాయామం లేక ఇటీవల గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని... అలాగే కొంతమంది హఠాత్తుగా మరణిస్తున్నారని కార్డియోలజిస్ట్ డా. మీర్జా బైగ్ పేర్కొన్నారు. ఇటువంటి వారి కోసం ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు... తప్పనిసరిగా ప్రతిఒక్కరూ నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. పరీక్షల అనంతరం శస్త్ర చికిత్స అవసరమైతే ఆరోగ్య శ్రీ ద్వారా ఫ్రీగా ఆపరేషన్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్ లో డా. సైయద్ కౌనియా , డా. సింధు , షైక్ ఇంల్తియాజ్ , షారుక్ హుస్సేన్ , గౌస్ పాషా , మహమ్మద్ ఖుదూస్ లు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

### మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ డిమాండ్

బాగ్ లింగంపల్లి, జూలై 23బీ (వాయిస్ టూడే): మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నల్గొండ జిల్లా వాసులు వనమాల ప్రవీణ్ కుమార్ గారు ఎన్నికవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల్లో బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నా కూడా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, ప్రధానకార్యదర్శి రాజేష్ బొంగురాల ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతి, ఉపాధ్యక్షులు బండారి అనిల్ మరియు మున్నూరు కాపు సంఘము తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వన్నామల ప్రవీణ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చింతపండు మహేందర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదవేణి రమేష్, ఉపాధ్యక్షులు ముకుంద అనిల్ పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

### ఎన్నికల్లో పొత్తులుండవు...

### 119 స్థానాలకు పోటీ చేస్తాం...

### బిఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాటుపడుతున్నాయి

### తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పి వినయ్ కుమార్





ఫిల్మ్ నగర్, 23 జులై: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఏ పార్టీతోను పొత్తులుండవని ఆ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పి.వినయ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తామని ఆయన అన్నారు. ఫిల్మ్ నగర్‌లోని ప్రశాషన్ నగర్ లో తెలంగాణ సమాజ కాంగ్రెస్ జండాను ఆదివారం ఆవిష్కరించిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఆదివారం వినయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ దాదాపు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత వేగంగా నిర్వహిస్తున్నామని, క్షేత్ర స్థాయిలోకి పార్టీని తీసుకెళ్లడమే తరువాయన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలను బద్దలు కొట్టడానికే తమ పార్టీ ఆవిర్భావించిందని, బిఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలే లక్ష్యంగా పని చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎస్సిని ముఖ్యమంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ మాట తప్పితే, ఎస్టీని ముఖ్యమంత్రి ని చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాటకాలాడుతున్నారని, బడుగు బలహీన వర్గాల అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయటమే తెలంగాణ సమాజ కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బిసిల పేరేత్తడానికే తెలంగాణ ప్రధాన పార్టీలు భయపడుతున్నాయని అన్నారు. రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను ముఖ్యమంత్రి పట్టించుకోవడంలేదని ఆయన వాపోయారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవడానికి ఉద్యకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని వినయ కుమార్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కల్పించటంతో పాటు రాజ్యాధికారంలో మహిళలను భాగస్వాములను చేయడం, రైతుల సంక్షేమాన్ని సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ సమాజ కాంగ్రెస్ పని చేస్తుందని డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ స్పష్టం చేశారు.అంతకు ముందు తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం, టి ఎస్ పి వెబ్ సైట్ ను వినయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, వినయ్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.నరహరి, రామక్రిష్ణ, వెంకట్ రెడ్డి, గౌతమ్, గంగాధర్, శ్రీ హరి, లక్ష్మణ్, బాలాచారి, శేఖర్ గౌడ్, సురేష్, అనికేత్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొనగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పెన్ చరిత్రలో మైలురాయి

జూబ్లీహిల్స్: పటేల్ ఇంటర్ప్రిన్యు నెట్వర్క్ తన క్రమ సదస్సు లో భాగంగా 19వ సదస్సుని సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైస్ వర్క్ షాప్‌ని జూబ్లీహిల్స్‌లో జరిగింది. దాదాపు 150 పటేల్ ఎంట్రీపీనర్స్, మెంటర్స్, మోడరేటర్స్ పాల్గొన్నారు. అల్పాహార విందు మరి తేనీటి పానీయంతో ప్రారంభమై, మాడిరేటర్ స్వాగతంతో మొదలై, కీనోట్ స్పీకర్‌గా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎంఈ (MSME) శ్రీ మండాల సుధీర్ గారు ప్రభుత్వపరంగా కొత్త పరిశ్రమలు నెలకొల్పే వారికి తగు సూచనలు సహాయా విషయాలపై అవగాహన చేశారు. పెన్మెంటేర్స్‌గా ఉన్న పటేల్స్ తమ పరిధిలో ఉన్న ప్రస్తుత అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాలో సదస్సులో చర్చించారు. విద్య మరియు విద్యాసంస్థల స్థాపనలో విద్యకు సంబంధించిన పురోగతికి సదస్సుకు విచ్చేసిన విద్యావంతులతో వేరువేరుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో చర్చ జరిపారు. అలా ఆర్థిక, బ్యాంకింగ్, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆహార, క్యాటరింగ్, ఆరోగ్య, ఫార్మసిటికల్స్, డయాగ్నస్టిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్స్, ఎలెక్ట్రానిక్స్, ఇన్ ఫ్రక్చర్, రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్, ఇన్సూరెన్స్, ట్రావెల్, ట్రాన్స్పోర్టేషన్, ఉత్పత్తి మరియు పరిశ్రమలు, రిటైల్, ట్రేడ్, డిస్ట్రిబ్యూషన్, ఫ్యాషన్, క్లాతింగ్, జువెలరీ ఇలాంటి అన్ని రంగాల్లోనూ నిష్టులైన వారితో- వారి వారికి సంబంధించిన శాఖలలో ఫేస్ టు ఫేస్ చర్చ కార్యక్రమం జరగడం కొత్త అనుభూతినిచ్చింది. సదస్సుకు వచ్చిన అతిథులను సత్కరించుకుని, స్టాల్స్ సందర్శన మరియు మధ్యాహ్నం భోజనంతో, వచ్చిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలపడంతో సదస్సు విజయవంతంగా ముగిసింది.



## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి

జూబ్లీహిల్స్ జూలై 22 (వాయిస్ టుడే): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం షేక్ పెట్ లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో పలు సమస్యలు ఉన్నాయని, అవి శాశ్వతంగా పరిష్కరించాలంటే కాంగ్రెస్ పార్టీ సరి అయిన పార్టీ అన్నారు. పేద ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉంటూ వారి అభివృద్ధికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.



## మహిళ కార్మికులకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు(వాయిస్ టుడే): పటాన్చెరు డివిజన్ పరిధిలో ఇటీవల మూతపడిన ఇంపీరియల్ గార్మెంట్స్ పరిశ్రమ మహిళా కార్మికులకు ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ఈఎస్ఐ నుండి రావలసిన బకాయిలు త్వరితగతిన ఇప్పించేందుకు కృషి చేస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పరిశ్రమ మహిళా కార్మికులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పరిశ్రమ మూసివేసిన సందర్భంలోనూ ప్రతి కార్మికురాలికి మూడు లక్షల రూపాయలకు పైగా పరిహారం అందించామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ప్రభుత్వపరంగా ప్రతి సంక్షేమ పథకాన్ని వర్తింపజేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.




## మంత్రి కేటీఆర్ జన్మదిన గీతాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని ప్రముఖ గాయకుడు నల్లగొండ నరసన్న చే ప్రత్యేకంగా రూపొందించిన గీతాన్ని ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన పైన అభిమానంతో పాటను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేటీఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గంలోని 300 మంది వికలాంగులకు మూడు కోట్ల రూపాయలతో స్కూటీలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కడుపున పుట్టిన ఆణిముత్యం కేటీఆర్ అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలోనే ఐటీ రంగాన్ని కొత్త పుంతలు అద్దుతూ, ఐటీ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజేష్, మెరాజ్ ఖాన్, కృష్ణ కాంత్, వెంకటేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 24 జూలై 2023

# 25న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కోసం ఇందిరాపార్కు వద్ద జరిగే నిరసన దీక్షను విజయవంతం చెయ్యాలి: కిషన్ రెడ్డి

బర్కత్ పుర, జూలై 23బీ (వాయిస్ టూడే): రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించకుండా పేదల ఆశయాలను గాలిలో కలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంకుశ పరిపాలనను గద్దె దించడం కోసం ఈ నెల 25వ తేదీన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కోసం ఇందిరాపార్కు వద్ద జరిగే నిరసన దీక్షను విజయవంతం చెయ్యాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక , ఈశాన్య రాష్ట్రాల మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్‌లోని 8 జిల్లాల సమావేశానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చెయ్యాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పేదల కోసం యుద్ధం చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. పేదలంటే కేసీఆర్ కుటుంబానికి ఎందుకంత చిన్నచూపు అనేది అర్థం కావడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పేదల అభివృద్దే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని కిషన్ రెడ్డి పేర్కోన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కోసం బీజేపీ చేస్తున్న నిరసన దీక్షకు పేదలు అధిక సంఖ్యలో పాల్గోనాలని కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు




డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద దాదాపు 4 కోట్ల మందికి ఇళ్ళను నిర్మించిందని, కానీ అందులో భాగంగా తెలంగాణకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతి చేసిన కారణంగా రాష్ట్రంలో పేదలకు ఇప్పటికీ డబుల్ బెడ్ రూమ్స్ రాలేదని గౌతమ్ రావు అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జ్ గోలి మధుసూదన్ రెడ్డి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా శ్యామ్ సుందర్ గౌడ్, నాయకులు నాగూరావు నామాజీ, రాజశేఖర్ రెడ్డి, రాములు, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, దీపిక , ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గోన్నారు.



## జిమ్ ప్రారంభోత్సవం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు(వాయిస్ టుడే): పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో ఉప సర్పంచ్ పల్లె శ్రీశైలం కుమారుడు శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న జిమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, శివానందం, విక్రమ్ గౌడ్, గోరెమియ, కుమార్ గౌడ్, కె శ్రీను, టి మోహన్, కె రాములు, సి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ద

## దివ్యాంగుల పెన్షన్ పెంపుతో మరోసారి గొప్ప మనసును చాటుకున్న సీఎం కేసీఆర్

### బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్: జులై 22(వాయిస్ టుడే): తెలంగాణలో దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల బహిరంగ సభ వేదికగా చేసిన ప్రకటనపై బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటనతో రాష్ట్రంలో 5 లక్షల 16 వేల మంది దివ్యాంగులు లబ్ధి పొందనున్నారని, దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు ఏ రాష్ట్రంలో కూడా ఇంత అద్భుతంగా అమలు కావడం లేదన్నారు. దివ్యాంగులు అందరితో సమానంగా ఎదగాలిఅన్నదే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఇకపై వచ్చే నెల నుంచి ప్రస్తుతం ఇస్తున్న రూ.3,116కు వెయ్యి రూపాయలు కలిపి రూ.4,116 పెంచిన పెన్షన్లు దివ్యాంగులకు ఇవ్వనున్నట్టు సీఎం కెసిఆర్ ప్రకటించి, దివ్యాంగులకు అండగా నిలిచారని, సీఎం కేసీఆర్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారని కార్పొరేటర్ సంతోషం వ్యక్తం చేశారు.

## క్రీడలు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, జులై 23(వాయిస్ టుడే): కార్గిల్ యుద్ధ విజయోత్సవాల సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోకుల్ ప్లాట్స్, కెపిహెచ్బి కాలనీలో, బాలాజీ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాము పర్యవేక్షణలో ఆదివారం షటిల్ బ్యాట్మెంటన్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆహ్వానం మేరకు బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు క్రీడోఉత్సవాల్లో పాల్గొని బ్యాడ్మింటన్ క్రీడాకారులను కలిసి అభినందించారు. అనంతరం షటిల్ బ్యాట్ కోర్టులో క్రీడాకారులతో ఆడి ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాట్మెంటన్ క్రీడలను ప్రోత్సహిస్తున్నటువంటి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆకుల రామును అభినందిస్తూ క్రీడాకారులందరు సమయనం పాటించి క్రీడా స్పూర్తితో క్రీడా పోటీల్లో గెలవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శరీర దృఢత్వానికి చాలా అవసరమని ఆయన తెలిపారు.



## చిట్కుల్ డబుల్ బెడ్రూం ఇండ్ల పరిస్థితి ఏంటి

### కేటాయింపులు దేవుడెరుగు కట్టుబడి పూర్తి కాకుండానే మరుగుణపడిన డబుల్ బెడ్రూం ఇండ్లు: గడీల శ్రీకాంత్ గౌడ్

పటాన్చెరు(వాయిస్ టుడే): పటాన్ చేరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్. 9 సంవత్సరాల కాలం గడుస్తున్న అధికారా పార్టీ నిర్లక్ష్యం వల్ల పూర్తి కాని డబుల్ బెడ్రూం ఇండ్ల కట్టుబడి పనులు మరియు పూర్తి అయిన వాటిని కేటాయించిన ఊసే లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి పటాన్ చేరు నియోజకవర్గానికి వచ్చి ప్రగల్భాలు పలికి తూతూ మంత్రంగా డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించారు కానీ పెండింగ్ లో ఉన్న వాటికి గురించి గానీ మాట్లాడలేదు అని ఆయన మండిపడ్డారు.

ఎలక్షన్ సమయం దగ్గర పడింది అని ఎమ్మెల్యే గారు ప్రచారానికే పరిమితం అయ్యారు,దళిత బందు, బీసీ బందు, మైనారిటీ బంద్ అంటు అబద్ధపు ప్రచారాలు మానుకొని డబుల్ బెడ్రూం ఇండ్ల విషయం పై దృష్టి సారించాలని ఆయన అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు మేలుకొని నియోజకవర్గ స్థాయిలో ఉన్న పూర్తి అయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించి పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున పోరాడి ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ ,భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, పటాన్ చేరు పట్టణ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ రెడ్డి,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జోగు ధన్ రాజ్,బిజెవైయం పటాన్ చేరు అసెంబ్లీ కన్వీనర్ రాజ్ గోపాల్ యాదవ్, మరియు యస్.ఆర్.కే యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు, పండుగలకు మఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యత

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు(వాయిస్ టుడే): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు, పండుగలకు మఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చి అధికారహోదా కల్పించడంతోనే ఊరూరా బోనాల మహోత్సవాలు ఘనంగా జరగుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో పోచమ్మబోనాల జాతర మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో అధ్యాత్మిక వైభవం కొత్త రాష్ట్రం వచ్చినప్పటినుంచి నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. మన పండుగలకు మన ప్రాంతంలోనే కాక విదేశాల్లో సైతం ప్రాధాన్యత వచ్చిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. అధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం, మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు , అభివృద్ధితో తెలంగాణ సుబిక్షంగా ఉందని ఆయన తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ సార్ హ్యాట్రిక్ సాధిస్తారని మంత్రి కేటీఆర్, హరీష్‌రావులు గట్టిగా నమ్ముతున్నారని దీన్ని నిజం చేయల్సిన బాధ్యత మనందిరపై ఉందని మరోసారి బలరిచి బీఆర్ఎస్ పార్టీ అధికారని చేపట్టేలా కృషిచేయాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలేష్,నాయకులు యాదగిరి, బిక్షపతి,శ్రీనివాస్, సత్యా నారాయణ, అశోక్, దశరథ్, వెంకటేష్, రవి,స్వామి, మహేష్, నవీన్,నరేష్, శ్రీధర్, రాజేష్, రాజేష్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, NMR యువసేన సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాలసాహిత్య రచనలకే జీవితాన్ని అంకితం చేసిన రెడ్డి రాఘవయ్య చిరస్మరణీయుడు

### బాలసాహితి శిక్షణాకారులైన చొక్కాపు వెంకటరమణ

కూకట్‌పల్లి, జూలై 23(వాయిస్ టుడే) బాలసాహితీ సేవకుడు, బాలసాహిత్య సామ్రాట్ కీ.శే. రెడ్డి రాఘవయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని సంస్మరణ నిర్వహణలో భాగంగా రెడ్డి రాఘవయ్య జీవిత చరిత్ర, బాల సాహిత్య విజ్ఞాన సర్వస్వం అను పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఆదివారం బాలానగర్ లోని హెూటల్ సామ్రాట్ లలో నిర్వహించిన సంస్మరణ సభతో పాటు కీ.శే. రెడ్డి రాఘవయ్య వారి సాహితీ సాంస్కృతిక సేవా కార్యక్రమాల పరిచయం మరియు వారి జీవిత సాహితీ సేవల గురించి తెలియజేస్తూ ప్రచురించిన రెడ్డి రాఘవయ్య జీవిత చరిత్ర సంకలనాన్ని ఆవిష్కరించారు. రాఘవయ్య అముద్రిత గ్రంథం చివరి రచన ముఖచిత్ర పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలసాహితీ సేవా తత్పరులు బాలసాహిత్య అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన సాహితీ వేత్తలు, రచయితలు, కవులు కళాకారులు, పండితులు అభిమానులు బంధువులు విచ్చేసి ఘనంగా నివాళులు అర్పించి రాఘవయ్యతో కలిగి ఉన్న సత్సంబంధాల్ని వారు నెమరేసుకున్నారు. మొదటగా ముఖ్య అతిథులను ఆహ్వానిస్తూ సభా కార్యక్రమ నిర్వహణను డి. హనుమంతరావు డాక్టర్ మావిశ్రీ మాణిక్యంను సభా వేదికకు ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ బాలసాహితి శిక్షణాకారులైన చొక్కాపు వెంకటరమణను వేదిక పైకి ఆహ్వానిస్తూ రాఘవయ్య ధర్మపత్ని శ్రీమతి నాగేంద్రమ్మను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా విచ్చేసిన డాక్టర్ దాసరి వెంకటరమణను శతావధాని డాక్టర్ మలుగ అంజయ్య, ప్రొఫెసర్ చంద్రశేఖర్, సతీష్ కుమార్, రచయిత ఉపన్యాసకులు అమ్మని శ్రీనివాసులు, కవి రచయిత వడిచర్ల సత్యం, సంకలణ రచయిత డి. హనుమంతరావు, పుస్తక పరిచయకర్త గంటా మనోహర్ రెడ్డి, బాలగోపాలం వ్యవస్థాపకురాలు ఆకెళ్ళ సుబ్బలక్ష్మి తదితరులను సభా వేదిక పైకి ఆహ్వానించారు. ముందుగా శ్రీమతి నాగేంద్రమ్మ చేతులమీదుగా రెడ్డి రాఘవయ్య చిత్రపటానికి పూల మాల చేశారు. తదుపరి అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శతావధాని, ప్రథమశ్రేణి తెలుగు భాషోపాధ్యాయులు డాక్టర్ మలుగ అంజయ్య అవధాని చేత ప్రార్ధన గీతం



ఆశువుగా ఆలపించారు. ముఖ్య అతిథి చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ రెడ్డి రాఘవయ్యతో ఉన్న చిరకాల పరిచయం 1970 దశకం నాటి మాటలు బాలసాహితీ మిత్రులతో కొనసాగిన సాహితీ వ్యాసంగాల గురించిన చర్చలు, బాలభవన్, కార్యక్రమాల గురించిన వివరాలు, యువభారతి రచయితల గురించి, సాహిత్య సేవ గురించి గుర్తు చేసుకున్నారు. అనంతరం రెడ్డి రాఘవయ్య జీవిత చరిత్ర పుస్తకం "బాలసాహిత్య విజ్ఞాన సర్వస్వం రెడ్డి రాఘవయ్య" సంకలణాన్ని సభికులంతో కలిసి గంటా మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ దాసరి వెంకటరమణ మాట్లాడుతూ పుస్తకంలోని అంశాలను కొన్నింటిని ప్రస్తావిస్తూ బాల సాహిత్య రచనకు పెద్దలే పిల్లలై బాల్యాన్ని ప్రదర్శించాలని ఆ పనిని రాఘవయ్య సంపూర్ణంగా చేశారని కథకులుగా విమర్శకులుగా, గేయ కథా రచయితగా, రెడ్డి రాఘవయ్య పూర్ణ పురుషులయ్యారని కొనియాడారు. ఆకెళ్ళ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ రెడ్డి రాఘవయ్య తమ బాలగోపాలం కార్యక్రమానికి దిశా నిర్దేశం చేసిన మార్గదర్శి, దిక్సూచి అని ప్రశంసించారు. ప్రొఫెసర్ చంద్రశేఖర్, సతీష్ కుమార్ వారి అనుభవాలను గుర్తు చేసుకుంటూ సభికులందరితో పంచుకున్నారు. అమ్మిన శ్రీనివాస్ మాట్లాడుతూ తన సాహితీ వ్యాసంగానికి శ్రీకారం దిద్దిన గొప్ప గురువు రెడ్డి రాఘవయ్యని, వారు నాలాంటి ఎందరో రచయితలకు దిక్సూచి అయ్యారని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ నేనేనని అమ్మిన శ్రీనివాస్ తన జ్ఞాపకా లను గుర్తు చేసుకుని ఉద్విగ్న భరిత వాతావరణాన్ని సృజింప చేశారు. రెడ్డి రాఘవయ్య చివరి పుస్తకం ముఖచిత్ర ప్రదర్శన, దాని గొప్పతనం దానికోసం శ్రమించిన వైనం గురించి రెడ్డి రాఘవయ్య కుమార్తె, తెలుగు భాషోపాధ్యాయురాలు శ్రీమతి రెడ్డి రాజేశ్వరి అశ్రునయనాలతో తన తండ్రి రాసిన చివరి పుస్తకం గురించి తెలుపుతూ ఇదే నా చివరి రచన కావచ్చు అని తండ్రి తనతో అన్న మాటలను గుర్తు చేసుకు న్నారు. తండ్రి మీద ప్రేమతో ఆ పుస్తక రాత ప్రతుల న్నింటిని సేకరించి అక్షరాక్షరాన్ని పరికించి అర్థం కాని అంశాల గురించి ఇతరులను అడిగి తెలుసుకుని తండ్రి రచనను పాఠక లోకానికి అందించే ప్రయత్నం చేస్తున్నానని చెప్పారు. అనంతరం కుమారులైన నాథుడు కోటేశ్వరరావు మరియు వారి బంధువులు వారి వారి అభిప్రాయాలను అభిమానాలను వ్యక్తీకరించి నివాళులర్పించి వచ్చిన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సభకు విచ్చేసిన అతిధులందరినీ శాలువాలతో ఘన సన్మానించారు. రెడ్డి రాఘవయ్య జీవిత చరిత్ర అయిన "బాల సాహిత్య విజ్ఞాన సర్వస్వం – రెడ్డి రాఘవయ్య" అను పుస్తకాన్ని రచించి సాహిత్య అభిమానాన్ని చాటుకున్న రచయిత డి. హనుమంతరావును కుటుంబ సభ్యులంతా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత సభికులందరికీ శాలువాలతో కుటుంబ సభ్యులు కొడుకులు కోడళ్ళు మనవళ్లు మనవరాళ్లు అందరు కలిసి షాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాఘవయ్యతో కలిసి జీవన యానంలో ప్రయాణం చేసిన స్నేహితులు బంధువులు సాహితీ బంధువులు, బాలసాహితీ వేత్తలు, వారితో పాటు పైడిమర్రి రామకృష్ణ, పుట్టగంటి సురేష్ కుమార్ కుమారుడు సూరజ్, జర్నలిస్ట్ త్రిమూర్తులు మరియు హిందీ అనువాదకులైన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణహోమంపై ప్రధానమంత్రి రాజీనామా చేయాలి

## మాలోతు సాగర్ సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు




వరంగల్(వాయిస్ టుడే): ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ మారన హోమంపై నిరసన గళాల పేరుతో ఆదివారం వరంగల్‌లోని RTA జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వరంగల్ జిల్లా రంగశాయిపేట ఆర్టిఏ జంక్షన్ లో సేవ్ మణిపూర్ అని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఆదివారం రోజున జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య ఆదితిగా సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ గారు పాల్గొని మాట్లాడుతు మణిపూర్ రాష్ట్రంలో గత 80 రోజులుగా మారణ హోమం జరుగుతున్నది. వందల మంది ఆదివాసి తెగలు, ఇతర ప్రజలు హత్యలకు గురవుతున్నారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతూ భారతావని సిగ్గుతో తలదించుకునే విధంగా జరుగుతున్నా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంలో పూర్తిగా విఫలమైనందున ఆ సంఘటనలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఇదేగాక మణిపూర్ రాష్ట్రంలో వందలకొద్దీ హత్యలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయాన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ఆ రాష్ట్ర బిజెపి పాలన వైఫల్యానికి నిదర్శనమని సాగర్ ఆరోపించారు. ఆదివాసీ మహిళ అయినటువంటి రాష్ట్రపతి, దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.గత మూడు నెలల నుండి మణిపూర్ లో మారణ హోమం జరుగుతుంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారం, విదేశాలు తిరగడం చేశారే తప్ప ఆ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేక పోయారని విమర్శించారు. ప్రధాని ప్రారంభంలోనే స్పందించి ఉంటే ఇంతటి దారుణాలు వందల కొద్ది మరణాలు, మహిళలపై సామూహిక హత్యాచారాలు జరిగేవి కావని తెలిపారు. కుకీ గిరిజన తెగకు సంబంధించిన ఒకరిని తల నరికి తడకకు వేలాడదీశారంటే ఆ రాష్ట్రంలో ఎంతటి భయాందోళన వాతావరణం ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శతాబ్దాలుగా గిరిజన తెగలు, ఇతర ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న మణిపూర్ రాష్ట్రంలో మారణ హోమం జరగడానికి బిజెపి అనుసరించిన మతోన్మాద రాజకీయాలే కారణమని ఆరోపించారు. దేశ రక్షణ కోసం పని చేసిన ఒక సైనికుడి భార్యని తన కళ్ళముందే బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడం భారతమాత సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విద్వేష, మతోన్మాద విధ్వంసకర విధానాలకు మణిపూర్ మారణ హోమం ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. సైన్యం, పోలీసుల కళ్ళెదుటే ఇంతటి దారుణాలు జరుగుతుంటే అరికట్టలేని ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండడానికి అర్హత లేదని బర్త్ రఫ్ చేసి శాంతిని నెలకొల్పేందుకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారాలకు పాల్పడిన బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలని సాగర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట సీఐటీయూ ఏరియా కమిటీ కార్యదర్శి గణేపాక ఓదెలు ఐద్వా మహిళా సంఘం ఏరియా కార్యదర్శి మాలోతు ప్రత్యుష అధ్యక్షురాలు జ్యోతి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్ కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ ఆవాజ్ కమిటీ ఏరియా కార్యదర్శి ఎస్డి అజ్జు అతిక్ గిరిజన సంఘాల నాయకులు బిల్డింగ్ కంస్ట్రాక్షన్ అధ్యక్షులు పెద్దరాజు రఘుపతి సంపత్ ఆటో యూనియన్ కోశాధికారి శాగంటి ప్రభాకర్ చరణ్ దీప కవిత జిట్ట గణేష్ మంద కిట్టు సైదులు పాషా తదితరులు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణ్ చౌదరి

కూకట్‌పల్లి, జులై 23(వాయిస్ టుడే): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలు పనిచేయాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణ్ చౌదరి. తెలిపారు. టిఫిన్ బైఠక్ లో భాగంగా ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ శివాని ఎంక్లేవ్ అపార్ట్మెంట్ వాసులు, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పన్నాలా హరీష్ రెడ్డి, ఇతర బీజేపీ నాయకులతో కలిసి టిఫిన్ బైఠక్ లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా శరణ్ చౌదరి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాల్సిన అవసరం ఉందని, అందుకు బూత్ లెవల్ నుండే కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు జాబితాలో అనేక అవకతవకలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, బీజేపీ శ్రేణులు అలాంటి తప్పిదాలను గుర్తించి ఓటు లేని వారి ఓట్లను నమోదు చేయించాలని, అలాగే ఒక్కరికి రెండు ఓట్లు ఉన్నవారిని కూడా గుర్తించి వాటిని తొలగించేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజేపీ గెలవడం ఖాయమని శరణ్ చౌదరి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నారాయణ పేట జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు పులిగొళ్ల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, అభిషేక్, శ్రవణ్, సాయిచంద్, రామకృష్ణ, భాను, శ్రీనివాస్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులు బండి ఆనంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక




నిర్మల్: ఆదివారం జిల్లా కేంద్రంలో ఆదివారం ఉద్యమ నేత కాంగ్రెస్ నిర్మల్ నియోజకవర్గ నాయకులు కూచాడి శ్రీహరి రావు గారి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరిని శ్రీహరి రావు గారు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆనంద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కుటుంబ మరియు నియంతృత్వ పాలన కొనసాగుతుందని.. తెలంగాణ ఏర్పడ్డాక దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని సీఎం కేసీఆర్ నమ్మబలికి దళితులను దగా చేశారన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్ రూం అంటూ ఆశ చూపిస్తూ, అర్హులు ఎవరికీ కూడా అందజేయలేదు అన్నారు. అనంతరం శ్రీహరి రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

## – పెన్షన్ పోరాటసాధక సమితి



కరీంనగర్ టౌన్, జూలై 23( వాయిస్ టుడే): 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు ప్రభుత్వ ఉద్యోగానికి నోటిఫికేషన్ విడుదలై ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు 2003 పాత పెన్షన్ పోరాట సాధక సమితి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి ఇనతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2004 జనవరి 1 తేదీకి ముందు నియామక ప్రక్రియ పూర్తయి 2004 జనవరి 1 తేదీ తరువాత ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం మెమో నం. 27/05/2021 జారీ చేసింది అని, దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సీపీఎస్ విధానాన్ని అమలు చేయాల్సి ఉన్నా కూడా జాప్యం చేస్తూ ఉద్యోగులను మానసిక ఆవేదనకు వురి చేస్తుంది అని అన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని తమకు న్యాయమైన డిమాండ్ ను నెట్లీవర్చాలని కోరారు. మంత్రి గంగుల స్పందిస్తూ ఈ విశయాన్ని క్యాబినెట్ సమావేశంలోనూ, అలాగే ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల రాజేందర్ రెడ్డి, రామ్ కిరణ్, వీరేందర్ రెడ్డి,ముకుంద రెడ్డి, జైపాల్ రెడ్డి, మాధవా రెడ్డి, విష్ణు ప్రసాద్ రావు, నరేష్, భవాని, స్వప్న, గాయత్రి పాల్గొన్నారు.



# ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ: హనుమకొండ బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందినటువంటి సీఎం సహాయనిది చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనారోగ్యం బారినపడి ఇబ్బంది పడుతున్నటువంటి వారికి వారి వైద్య ఖర్చులు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తుందని,వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 14 మందికి రూ.11,03,500 చెక్కులను పంపిణీ చేశారు.అనారోగ్యం పాలైన అభాగ్యులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, బడ్జెట్ లో కొన్ని వేయిల కోట్ల రూపాయలను వైద్యానికి, వైద్య సేవలకు ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని, సీఎం కేసీఆర్ అని అన్నారు. ఆపద కాలంలో ఉన్న నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమయంలోనైనా క్యాంపు కార్యాలయానికి కానీ,స్థానిక కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే తన దృష్టికి తీసుకు వస్తారని అన్నారు. నేరుగా నా దృష్టికి తీసుకువచ్చిన వాళ్ళ సమస్యలు పరిష్కరించేందుకు ఒక అన్నగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కాంబ్లే సూర్యకాంత్



నిర్మల్: ఆదివారం జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పురుషోత్తం చారి మరియు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ లింబాద్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పురుషోత్తం చారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసి అన్ని వేళలో ఇంతవరకు ప్రజలకు ఎంతో మేలు కలిగే విధంగా చేసిన సేవలను నిర్మల్ పట్టణంలోని ప్రాంత ప్రజలకు చట్టాల అవగాహన కలిగించి న్యాయం జరిగే విధంగా సేవలు అందించాలని కోరడం జరిగింది ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్ నాయక్ ఉదయం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మారాజు గంగాధర్ పాల్గొన్నారు



# కూకట్‌పల్లి కోటలో బీజేపీ ఎగురవేస్తాం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, జులై 23(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పులిగోన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ సీనియర్ సిటిజన్స్ కుమారస్వామి, భాస్కర్ మరియు కాలనీలోని ఇతర సీనియర్ సిటిజన్స్ తో నిర్వహించిన అల్పాహార సమావేశంలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిని పటిష్ట పరుస్తూ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా సమిష్టిగా పనిచేసి కూకట్ పల్లిలో బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చరణ్, డివిజన్ అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, కోశాధికారి సాయి చంద్, అభిషేక్, శ్రవణ్, కృష్ణ, సతీష్, రామకృష్ణ, భాను, శ్రీనివాస్, సుదర్శన్, రాజ్ కుమార్, రామ్మోహన్, మహదేవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడును సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు మిత్రులు



కూకట్ పల్లి, జులై 23(వాయిస్ టుడే): హైదరాబాద్ సోమాజి గూడలోని ప్రెస్‌క్లబ్‌లో నూతనంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్. వేణుగోపాల్ నాయుడును జర్నలిస్టు మిత్రులు వి. శ్యామ్ సుందర్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు దాదె వెంకట్ మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా దర్గా చిన్న గౌడ్ గోల్డ్ మ్యాన్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్, జులై 23(వాయిస్ టుడే): తెలంగాణ తెలుగు జనత పార్టీ అధ్యక్షులు, గోల్డ్ మాన్, దర్గా చిన్న గౌడ్ పైల్వాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం లో అభిమానుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా ఆయనకు అభిమానులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ నన్నే బాషా మరియు తోటి విలేకరులతో వెళ్లి ఆయనను కలిసి శాలువా తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు మరెన్నో సేవలను అందించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విలేకరులు క్రాంతి కుమార్, బాల కృష్ణ, సునీల్ కుమార్, మిత్రులు అరుణ్, పండు, సురేష్ పాల్గొన్నారు.

# భారత దేశం సిగ్గుతో తల దించుకునేలా పరిపాలిస్తున్న మణిపూర్ సంఘటన

## బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు కామ్లే సూర్యకాంత్

నిర్మల్: ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్యకర్తల సమావేశంలో బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు కామ్ లే సూర్యకాంత్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళా లని నగ్నంగా ఊరేగిస్తూ, పంట పొలాల్లో తీసుకెళ్లి సామూహిక అత్యాచారం చేసి పైశాచిక ఆనందం పొంది నగ్నంగా ఊరేగించిన ఉన్మాదులను వెంటనే ఊరి శిక్ష విధించాలి. బేటి బచావో బేటి పడావో అని నినాదంతో పోకడలు పలికిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మణిపూర్ కాదు భారతదేశాన్ని సిగ్గుతో తలదించుకొనేలా చేసిన సందర్భంగా వెంటనే భారత మాన వలికి క్షమాపణ కోరి రాజీనామా చేయాలి అని అన్నారు అనంతరం లంబాడ



హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ రామ రాజ్యాం అని కీచక రాజ్యం చేస్తున్నావ్.! దిశకు జరిగిన న్యాయం. ఇలా ఆదివాసీ తల్లులకు జరగాలి.! నేడు సర్వసభ్య సమావేశం తల దించుకునే ఈ ఘటన కు సిగ్గుతో తలదించుకొని పూర్తిగా బాధ్యత వహిస్తూ భారత ప్రజావాణికి క్షమాపణ కోరి మణిపూర్ రాష్ట్రం సీఎం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్ బాలల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్ నాయక్ బహుజన్ ముక్తి పార్టీ ఉపాధ్యక్షుడు మమ్మద్ హుస్సేన్ మారాజు గంగాధర్ పాల్గొన్నారు.

# 26న కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ



కామారెడ్డి జిల్లా:జులై23(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 26న మణిపూర్ మణిపూర్ లో మహిళల అత్యాచార,హత్యల దాష్టి కాలకు నిరసనగా నిరసన ర్యాలీ నీ విజయవంతం చేయాలని బహుజన ఐక్యవేదిక కామారెడ్డి జిల్లా పిలుపునిచ్చింది. మణిపూర్‌లోని కుకిజో గిరిజన తెగకు చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి,అత్యాచారం చేసి ఆపై హత్య చేసి రెండు నెలలు గడుస్తున్నా అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం స్పందిచక పోవడం సిగ్గుచేటని బహుజన ఐక్యవేదిక అక్షేపించింది.గిరిజన తెగల పైల పై వరుస దాడులు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.(అంబేద్కర్ సంఘం ,SC, ST, DTF, TPTF, TSUTF ఉపాధ్యాయ సంఘాలు, MRPS, మాలమహానాడు, BVM, PDSU,SFI,BDSF, BCవిద్యార్థి సంఘాలు,లంబాడా హక్కుల పోరాట సమితి,బీసీ ,మైనార్టీ ముస్లిం,మైనార్టీ క్రైస్తవ సంఘాలు బహుజన సంఘాలు మరియు BSP,DSP,CONGRESS,TJS,CPM,MCPI,MIM,TDP మొదలగు రాజకీయ పార్టీలతో ( బహుజన ఐక్య వేదిక) తేదీ26 బుధవారం 11:30 లకు జిల్లా కేంద్రం లో గల సిఎస్ఐ గ్రౌండ్ నుండి ఈ నిరసన ర్యాలీ మొదలవుతుంది. మణిపూర్‌లో ఇంత జరుగుతున్నా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న బీరెల్ సింగ్ ఇట్లాంటివి వందలు జరిగాయి. అందుకే ఇంటర్నెట్ ఆపివేసామని చెప్పడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం, నిర్లక్ష్యంగా ప్రెస్ మీట్లో మాట్లాడం అహంకారం,బాధ్యత రాహిత్యం కనిపిస్తుంది.కావున ప్రజల పట్ల బాధ్యత లేని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి మణిపూర్ లో జరిగిన ప్రతి సంఘటనపై సిట్టింగ్ న్యాయమూర్తిచే విచారణ జరిపించాలి. బాధితులకు ప్రభుత్వం అండగా ఉండాలి రక్షణ కల్పించాలి ప్రతి బాధిత కుటుంబానికి 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించాలి అలా చేయని సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కావున జిల్లాలోని బహుజన సోదర, సోదరీమణులారా ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు ఆలోచించండి మనం ఈ దాడులను ఎదుర్కోక పోతే ఆ దాడులు మన మీద కూడా జరగవచ్చు. కావున ప్రతీ ఒక్కరూ పెద్దమొత్తంలో ఈ ర్యాలీలో పాల్గొని మన రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## వికలాంగులకు పెన్షన్ పెంచిన కేసీఆర్‌కు పాలాభిషేకం!



పెద్దపల్లి , జులై 23 (వాయిస్ టుడే న్యూస్) పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జూలపెల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ & BJP పార్టీ కి చెందిన వారు గులాబీ గూటిలో చేరారు వీరిలో మాజీ ఎంపీటీసీ రాగుల నర్సింగం,%వీణ% అన్నమీయ్యా, గుర్రం సంపత్ గౌడ్,కటికిరెడ్డి మొండయ్య, అబీబెంగుల రాజయ్య,కొరేపు ఓదెలు,మహంకాళి మొండయ్య,బీమోజు రామాంజనేయులు, కన్నం లచ్చయ్య,శనిగారపు లచ్చయ్య లకు గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు కండువా కప్పి భారత రాష్ట్ర సమితి (BRS)లోకి ఆహ్వానించారు.వికలాంగులకు నాలుగు వేల 16 పెంచిని పెంచినందుకు కేసిఆర్ కు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, తదితరులున్నారు.

## “రిలే నిరాహార దీక్షలను” విజయవంతం చేయండి




కరీంనగర్ రూరల్, జూలై 23( వాయిస్ టుడే): ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు పరిపాలన దగ్గరగా ఉండటానికి ఉమ్మడిగా ఉన్న పది జిల్లాలను 31 జిల్లాగా ప్రకటించింది. రాష్ట్రంలో నూతన మండలాలను ఏర్పాటు చేసింది. ఇవన్నీ ప్రజాభివృద్ధికి, ప్రజా సౌకర్యం కోసం ఏర్పాటు చేసింది. కరీంనగర్ జిల్లాలో గల కొత్తపల్లి మండలం ఎనిమిది గ్రామాలతో ఏర్పడింది, ఆసిఫ్ నగర్ (బావుపేట )నాగుల మల్యాల, ఖాజీపూర్, ఎలగందుల, కమానుపూర్, బద్దిపల్లి, మల్కాపూర్, చింతకుంట, గ్రామాలకు సంబంధించిన కొత్త పెల్లి మండలం గా ఉంది. అయితే ప్రస్తుతం కొత్తపల్లి గ్రామం మునిసిపాలిటీ అయినందున ఇదే మండలంలో ఉన్న ఆసిఫ్ నగర్ (బావుపేట) గ్రామం చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు మూడు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది అలాగే రవాణా సౌకర్యం మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో కూడుకొని ఉంది. గ్రానైట్ వ్యాపారంతో ప్రపంచంలో ఒక పేరుగాంచిన గ్రామంలో ఉంది అని బావుపెట మండల సాధక కమిటీ సభ్యులు కిషోర్, జింధం ప్రసాద్ అన్నారు. వారు మాట్లాడుతూ ఈ గ్రామం మండల కేంద్రంగా కొనసాగాలని ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు మరియు అందరికీ మంత్రి తో సహా అందరికి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఇప్పటివరకు అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని స్పందించడం లేదు. ఈ గ్రామాన్ని మండలం కేంద్రంగా ఏర్పాటు చేయుటకు మంత్రి గంగుల కమలాకర్ కూడా హామీ ఇచ్చారు. కానీ కొన్ని మండలాలు కొత్తగా ఏర్పడ్డాయి. కొత్త పెల్లి పేరును తొలగించి ఆసిఫ్ నగర్ (బావుపేట) పేరును చేర్చుటకు ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక మంత్రి వెంటనే చొరవ చూపాలని కోరుచున్నాము. మండల ఏర్పాటు కొరకు ఈ రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయుటకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు కార్మికులు, కర్షకులు అందరూ పూర్తి మద్దతు తెలియజేయపలసిందిగా జాయింట్ యాక్షన్ కమిటీగా పిలుపునిస్తున్నాం అన్నారు. గత 7 రోజులుగా గ్రామ పంచాయతీ ముందు రెలే నిరాహార దీక్షలు చేపట్టామని మండలం ఏర్పడే వరకు దీక్షలు కొనసాగుతాయి అన్నారు.

## బిఎన్ఆర్‌కెఎస్ ఆవిర్భవ సభను విజయవంతం చేయండి



రఘునాథపల్లి,జూలై23, (వాయిస్ టుడే): బిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలంలోనీ వివిధ గ్రామాలు తిరుగుతూ కుర్చపల్లి గ్రామానికి చేరుకునీ కార్మికులను కలిసి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర బిఎన్ఆర్ కేస్ ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య అన్నారు.కార్మిక సంఘ సభ్యులతో మాట్లాడుతూ... ఆగస్టు 5,6 తారీకులలో బి.ఎన్.ఆర్ కేస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడానికి అన్ని గ్రామాల కార్మిక సంఘ సభ్యులు సభను విజయవంతం చేయాలని కోరరు.ఈ కార్యక్రమంలో కుర్చపల్లి గ్రామ అధ్యక్షులు తోకల రమేష్, గొట్టే విల్సన,వజ్రోజి రవీంద్ర చారి,గొట్టే మోసే నరసయ్య బట్ట పరిశీ,తోకల రాజకుమార ,తోకల శ్రీకాంత్ తోకల సుధాకర్, చింటూ తోకల అనిల్,తోకల భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## మణిపూర్ ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, జులై 23 (వాయిస్ టుడే న్యూస్) సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ. ఆధ్వర్యంలో మణిపూర్లో ఆదివాసీలపై అత్యాచారాలు దాడులు దమాన కాండను హత్యలను ఖండిస్తూ ఈ సంఘటనలకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ గోదావరిఖని లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ మణిపూర్ లో గత మూడు నాలుగు నెలల నుండి ఆదివాసీలు, ఆదివాసీ మహిళలపై అనేక రకాల దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే అనేకమంది ఆదివాసీల గృహాలు ధ్వంసం చేశారని అడ్డు వచ్చిన వారిపై దాడులు కొనసాగించి హత్యలు కూడా చేశారని దానిలో భాగంగానే మహిళను వివస్త్రను చేసి ఊరేగించడం ఇలాంటి అనేక ఘటనలు మణిపూర్లో నేడు అనేకం జరుగుతున్నాయని అనేక సంఘటనలు వెలుగులోకి రాకుండా మీడియాను ఇంటర్నెట్ను బందు చేసి అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని తాను ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని దోషులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీలకు తగిన భద్రతను కల్పించాలని లేనియెడల ప్రజల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని రాజన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్, ఏ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్, ఎం దుర్గయ్య, కే మొగిలి, ఐద శ్రావన్, టి రామ్ కీ,ఎం కొమరయ్య, శ్రీకాంత్,కె ధర్మేందర్, హరిప్రసాద్, శ్రీనివాస్, తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

# జవహార్ నగర్‌లో మౌన ప్రదర్శన

### ప్రజా సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన ర్యాలీ

### పూర్తిస్థాయి మద్దతు ప్రకటించిన వామపక్షాలు ప్రజా సంఘాలు




మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 23: మణిపూర్ అత్యాచార బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ ఆదివారం జవహర్ నగర్ ప్రజా సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో బారీ మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి. తోటకూర వజ్రెష్ యాదవ్. గద్దం శ్రీనివాస్ వామపక్ష నేతలు దర్శనం యాదగిరి. చింత యాదయ్య. శివన్నారాయణ. ప్రవీణ్. బీఎస్పీ నాయకులు చీర్యాల జంగయ్య. బిర్రు యాక స్వామి. రచయిత ఎస్.కె మీరాలు పాల్గొని పూర్తి మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మణిపూర్ గిరిజన మహిళలపై జరిగిన అమానుష సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారి కోళ్ల ఫారం బస్ స్టాప్ నుండి మొదలుకొని మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వరకు మౌన ప్రదర్శన కమిటీ కన్వీనర్ కార్మిక మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.కె మస్తాన్ బి ఆధ్వర్యంలో అనేకమైన జన సందోహంతో నిర్వహించిన ఈ మౌన ప్రదర్శన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలే కాకుండా భారతదేశ ప్రజలందరూ ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి, హత్యలు, అత్యాచారాలకు దిగడం అమానుషమైన, హేయమైన పైశాచిక చర్యల పట్ల కేంద్రంలో బిజేపి నరేంద్ర మోదీ, అమిత్ షాలు ఏం మాత్రం చెల్లించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ఇలాంటి ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో కూడా అధికారంలోకి వస్తే మానవత్వం మంటకలిసి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే మణిపూర్ రాష్ట్రంతోపాటు దేశంలో శాంతి నెలకొనాలంటే తక్షణమే బిజేపిని గద్దె దించడం ద్వారానే అది సాధ్యం అని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, గద్దం శ్రీనివాస్, వామపక్ష పార్టీలకు చెందిన నేతలు ధ్వజమెత్తారు మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్రమోదీ, మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ముస్లిం కమిటీ ఎండి పాషా మియా క్రిస్టియన్ ఆనంద్ పాస్టర్ ఆధ్వర్యంలో అత్యధికంగా జన సమీకరణ చేసినందుకు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మహిళా న్యాయకీమణులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు

### వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి




వరంగల్ క్రైం, జూలై 23 (వాయిస్ టుడే ప్రతినిధి): నీటి సరఫరా లో అంతరాయం కలుగకుండా చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా పరిధిలోని 35వ డివిజన్ లోగల సాయి గణేష్ కాలనీ ప్రాంతాలలో మేయర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. దీనికి ముందు కాలనీలో పర్యటించే క్రమం లో తక్కువ పీడనం (ప్రెషర్)తో నీరు వస్తుందని కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ మేయర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన మేయర్ అధికారులను ఆదేశించి అక్కడ వాల్వ్ ఏర్పాటు చేసి పీడనం పెంచి నీటి సరఫరా సక్రమంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించి పూర్తి చేసిన నేపథ్యంలో ఆదివారం క్షేత్ర స్థాయి లో అట్టి ప్రాంతంలో పర్యటించిన దరిమిలా స్థానికులను కలిసిన క్రమంలో తమ సమస్య పరిష్కారం పట్ల ప్రత్యేక చొరవ చూపిన మేయరుకు మరియు కార్పొరేటర్ కు అట్టి ప్రాంత వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా రోడ్డు వేయించాలని అక్కడి కాలనీ వాసులు మేయర్ ను కోరగా రోడ్డు ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అక్కడే ఉన్న నాలా ను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ అట్టి నాలా ను పూర్తి స్థాయి లో డి-సిల్టింగ్ చేయించాలని ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, సి.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, డి.ఈ. రవికిరణ్, ఏ.ఈ.హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తో పాటు స్థానికులు పోలేపాక నరేందర్, సౌతాకారి నరేష్, వకోడే మధు, మచ్చ ప్రశాంతి, సంగోజు ఝాన్సీ, సింగసాని శరత్, పన్నీరు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్



కరీంనగర్, జులై 23 (వాయిస్ టుడే): జిల్లాలో మూడు రోజులు గా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ (SSG)2023 కి జిల్లా, మండల అధికారులు సమన్వయం తో పని చేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ సూచించారు. రామడుగు మండలంలోని రాంచంద్రపూర్ , గోపాలరావు పేట గ్రామాలను యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు వెంకటేష్ , కాశీనాథ్ లతో కలిసి పరిశీలించారు రాంచంద్రపూర్ లో అంగన్వాడీ కేంద్రంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన టాయిలెట్ మరమ్మతు పనులను పరిశీలించి, వెంటనే అక్కడ అంగన్వాడీ కేంద్రం నడిచేలా సూచించారు. గోపాలరావు పేట గ్రామంలో జీపీ కార్యాలయం, పలు నివాస గృహాలు పరిశీలించారు మరుగుదొడ్లు వినియోగం, ఇంకుడు గుంతలు , పరిశుభ్రత గురించి అడిగి తెలుసు కున్నారు. రామడుగు లో నర్సరీ వద్ద డ్రాగన్ ఫ్రూప్ట్ మొక్కల పెంపకం చూసి పంచాయతి కార్యదర్శి రేవంత్ రెడ్డి ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, డీపీవో వీర బుచ్చయ్య , ఎంపీడీఓ భాస్కరరావు, యూనిసెఫ్ సమన్వయ కర్త కిషన్ స్వామి సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధు లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఏఐటీయూసీలో నూతన ఫిట్ కమిటీ ఎన్నిక!

గోదావరిఖని, జూలై 23 (వాయిస్ టుడే న్యూస్): సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిడికె 2 ఇంక్లయిన్ నూతన ఫిట్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని, ఫిట్ సెక్రటరీ గా పర్లపెల్లి రామస్వామి, సహాయ కార్యదర్శులు గా పొన్నాల వెంకటయ్య, గుడాల శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా బొల్లం శ్రీనివాస్, జోసెఫ్, యాదయ్య, పెద్దెల్లి శంకర్, ముఖ్య సలహాదారుగా ఎల్.రమేష్ తో పాటు 40 మంది డెలిగేట్స్ ను ఎన్నుకున్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో లో జరిగిన ఏఐటీయూసీ డెలిగేట్ ల సమావేశం లో నూతన ఫిట్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్ లు తెలిపారు. లో కార్మికుల సమావేశంలో ఏఐటియుసి నాయకులు భాస్కర్,బోగ సతీష్ బాబు, గుర్రం ప్రభుదాస్, ఆకునూరి శంకరయ్య పాల్గొన్నారు.

## విన్ను చికెన్ సెంటర్ ఎదుట బైఠాయించిన కోళ్ల రైతులు

### అధికారులు స్పందించి కోళ్ల రైతులకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని డిమాండ్..



కామారెడ్డి జిల్లా:జులై 23(వాయిస్ టుడే ప్రతినిధి) అప్పులు చేసి కోళ్ల పెంపకాన్ని చేపడితే ఓ చికెన్ సెంటర్ యజమాని రైతుల దగ్గర కోళ్లను కొనుగోలు చేసి అందుకు సంబంధించిన డబ్బులు అడిగితే బెదిరింపులకు గురి చేశాడు. అంతేకాకుండా డబ్బులు అడిగితే చంపేస్తానంటూ కత్తితో బెదిరిస్తున్నాడు ఈ సంఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో గల విన్ను చికెన్ సెంటర్ యజమాని శ్రీనివాస్ గత కొన్ని నెలలుగా కోళ్ల రైతుల వద్ద కోళ్లను కొనుగోలు చేశాడు. ఇందుకు సంబంధించిన సుమారు 6 లక్షల రూపాయలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడు.కోళ్ల రైతులు చికెన్ సెంటర్ వద్దకు వెళ్లి బకాయి డబ్బులు ఇవ్వాలని అడిగారు. దీంతో చికెన్ సెంటర్ యజమాని తమ్ముడు కత్తితో రైతులను బెదిరిస్తున్నాడని దీంతో చికెన్ సెంటర్ ఎదుట రైతులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. అంతేకాకుండా చికెన్ సెంటర్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదహించారు. ఈ సందర్భంగా కోళ్ల పెంపకం రైతులు మాట్లాడుతూ గత 11 నెలలుగా రైతులకు సంబంధించిన బకాయి పడ్డ ఆరు లక్షల రూపాయలను విన్ను చికెన్ సెంటర్ యజమాని శ్రీనివాస్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుండా రైతులను చికెన్ సెంటర్ యజమాని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వను ఏమైనా చేసుకోండి అని బెదిరింపులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. డబ్బులు అడిగితే స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పేరు చెబుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే స్పందించి రైతులకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పై సినిమా నిర్మిస్తాం

## చిత్ర డైరెక్టర్ మహాలంక సేనాపతి



కరీంనగర్ టౌన్, జూలై 23( వాయిస్ టుడే): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడుదొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర పైన రాష్ట్రంలో ఉన్న కుల సంఘాల నాయకత్వంలో ప్రముఖ డైరెక్టర్ అయినా మహాలంక సేనాపతి డైరెక్షన్ లో ఈ సినిమా రూపకల్పన జరుగుతుందని సేనాపతి అన్నారు. ఈ చిత్ర నిర్మాణ పర్యవేక్షణ కోసం అన్ని కుల సంఘాల నాయకులను కలుపుకుని నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మహాలంక సేనాపతి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, మాతృభూమి వెట్టి చాకిరి విముక్తి పోరాటం చేసి తడిత పీడిత ప్రజల కోసం తెలంగాణ ప్రజల కోసం చేసిన పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పై సినిమా నిర్మిస్తున్నామని దీని నిర్మాణ బాధ్యతలలో వివిధ కులాలకు, వర్గాలకు చెందిన కుల సంఘాల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఉన్నారని వారు అన్నారు. ఈరోజు కరీంనగర్ భవనంలోని ఉజ్వల పార్క్ సమీపంలో నాయీబ్రాహ్మణ విద్యార్థి హాస్టల్ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి దొడ్డి కొమరయ్య సొసైటీ దొడ్డి కొమరయ్య మూవీ నిర్మాణ డైరెక్టర్ మహాలంక సేనాపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అది మల్లేషం, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మీస బీరయ్య, కర్రె పావని, కొయ్యడ సృజన్ కుమార్, సింగిరాల వెంకటస్వామి, మేకల చంద్రశేఖర్ యాదవ్, తొంటి రమణయ్య, ఈరాళ్ళ విజేయ్ కుమార్, కడారి అయిలయ్య, చిగుర్ల శ్రీనివాస్ బండి మల్లన్న యాదవ్, తొంటి స్వరూప శ్రీరాముల రమేష్, గర్శకుర్తి శంకర్, పలుమారు మల్లేష్ యాదవ్, గర్శకుర్తి నర్సయ్య, కనకం నరేష్ యండి సుబాన్ అలీ,లెక్కల నగేష్ పాల్గొన్నారు. సుతారి లచ్చన్న జిల్లా కమిటీ చైర్మన్‌గా, జిల్లా కమిటీ సభ్యులుగా గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, కర్రె పావని, కొండ రవీందర్, నర్సింగోజు శ్రీనివాస్, చిగుర్ల శ్రీనివాస్, సందవేణి గింతాజాలి, అది మల్లేషం పటేల్, సింగిరాల వెంకటస్వామి, ఓరుగల్ల తిరుపతి, బాగోతం రాము, ఎల్లమల్ల కృష్ణ, పెద్ది శ్రీను, కాదరి కుమారస్వామి, నల్లగోని శ్రీనివాస్, తోంటి రమేష్, వీరబోయిన మల్లేష్ యాదవ్, గుంటి స్వప్న తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో పోరాడుదాం

## – డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి



కరీంనగర్ టౌన్, జూలై 23 ( వాయిస్ టుడే): తెల్ల దొరల గుండెల్లో రైళ్ల పరిగెత్తించిన స్వాతంత్ర ఉద్యమ విప్లవ యువకిశోరం చంద్రశేఖర్ ఆజాద్ అని తిరుపతి అన్నారు.స్థానిక మంకమ్మ తోటలోని చంద్రశేఖర్ ఆజాద్ 117వ జయంతి వేడుకలను డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి పూలమాల వేశారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి నరేష్ పటేల్ జి తిరుపతి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలను సైతం తెగించి బ్రిటిష్ తెల్ల దొరలపై వీరోచితమైన పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని వారు కొనియాడారు. హిందుస్థాన్ రిపబ్లిక్ సంస్థలో చేరి యువతను చైతన్యం చేసిన గొప్ప వీరుడు అని వారు అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. ఆజాద్ జీవిత చరిత్రను దేశవ్యాప్తంగా పాఠ్యాంశంలో చేర్పించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా రోజురోజుకు నిరుద్యోగ శాతం పెంచుతూ యువత హక్కులను కాలరాస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ ఆజా స్ఫూర్తితో నేటితరం యువత ఉద్యోగ ఉపాధి సాధనకై పోరాటాలకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వర్ధంతి వేడుకలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, వినోద్, భాస్కర్, అజయ్, అంబర్ సింగ్ పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.వి.శ్యాంప్రసాద్ లాల్!



పెద్దపల్లి జిల్లా: జూలై 23 (వాయిస్ టుడే న్యూస్) పెద్దపల్లి జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా జి.వి. శ్యాంప్రసాద్ లాల్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.వి.శ్యాంప్రసాద్ లాల్ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ చాంబర్లో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటల్లో పొన్నంకు పార్టీ పదవి

## హామీ ఇచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే

కరీంనగర్ టౌన్, జూలై 23( వాయిస్ టుడే): విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ పోరాట యోధుడు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించి పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, డిసిసి కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావుతో పాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల 700 మంది పార్టీ శ్రేణులతో కలిసి నేడు గాంధీభవన్ తరలివెళ్లి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే గారికి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ మరువలేదని, మరొక 48 గంటల్లో కార్యకర్తలు ఆయన మద్దతుదారులు ఊహించిన దానికంటే పెద్ద పదవి ఆయనకు కేటాయించడం జరుగుతుందని, ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అన్యాయం జరగదని, ఈ విషయంలో కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పొన్నం ప్రభాకర్ గారికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా నుండి గాంధీభవన్ కు తరలిన వారిలో జిల్లా కాంగ్రెస్ బీసీసీ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సంగీతం శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి, డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్, కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్ కుమార్, రామిడి రాజిరెడ్డి, రహమత్ హుస్సేన్, వెన్న రాజ మల్లయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాహుల్, డీసీసీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొర్వీ అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్ లతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న హింసాకాండ కు నిరసనగా శాంతి ర్యాలీ




కామారెడ్డి జిల్లా:జులై 23(వాయిస్ టుడే ప్రతినిధి) మణిపూర్ ఘటనను నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఎస్ఐ చర్చి నుండి పాత బస్ స్టాప్ వరకు బహుజన సంఘాలు,జిల్లా క్రైస్తవ సంఘాల యూజన సంఘాల ఆధ్వర్యంలో 700 మందితో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ సంఘ నాయకులు మాట్లాడుతూ మణిపూర్ మహిళలపై జరిగిన ఘటనను ప్రపంచ దేశాలు సైతం ఖండించడం జరిగిందన్నారు కానీ మన దేశంలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఘటన కారకులైన వారిని అరెస్టు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరును ఎండగట్టడం జరిగింది. దేశంలో మహిళా కమిషన్ ఉందా లేదా అని ప్రశ్నించడం జరిగింది. మహిళలపై మానభంగాలు హత్యలు చేస్తూ గిరిజనులను స్థానిక ప్రజలను చిత్రహింసలు పెట్టి చంపుతూ భయభ్రాంతుల గురి చేస్తున్నారు. మతం పేరుతో దేశంలో మతకల్లోలను సృష్టించాలని చూస్తున్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమని చెప్తూ భారత రాజ్యాంగాన్ని మనకు అందించారు కానీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ దేశ ప్రజలను స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. వెంటనే మణిపూర్ ఘటన కారకుల పైన చర్యలు తీసుకొని దేశాన్ని రాష్ట్రాన్ని స్వేచ్ఛగా ఉండాలని కోరుతున్నాము. ప్రభుత్వం స్పందించకపోతే అన్ని సంఘాలతో ఏకమై పెద్ద ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.బిషప్ డా దాస్ ఎల్లం ,, అంబెడ్కర్ సంగం జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, బహుజన ఐక్య వేదిక కన్వీనర్ క్యాతం సిద్ధరాములు,భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, పాస్టర్లు జోసెప్ కిషోర్, జాషువా, మాణిక్యం, శాప శ్రీనివాస్, మోజెస్, హెూసన్నా, ప్రకాష్ రెడ్డి, బివై స్వామి, యేషయా, సంతోష స్వామి, వివిధ పాస్టర్లు, క్రైస్తవ సోదరి సోదరి మణులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,



# పెద్దపల్లి నుండి సీఎం కెసీఆర్ పోటీచేస్తే T-MRPS స్వాగతం!

గోదావరిఖని, జూలై 23 (వాయిస్ టుడే న్యూస్) అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 5 నెలలు గడువు మాత్రమే ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడనుండి పోటీ చేస్తారన్న వార్త రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లి నియోజకవర్గం నుండి పోటీ చేస్తారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. దీనికి %ఒ-వీ౯ూ% పెద్దపల్లి జిల్లా కమిటీ పూర్తిగా స్వాగతిస్తున్నాం అని జిల్లా నాయకులు యాసర్ల రాజుకుమార్(తిమోతి) పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధిలో వెనకబడి ఉన్నది. జిల్లాలో వ్యయసాయరంగంతో పాటు సింగరేణి, ఎఫ్ సి ఐ, సిమెంట్ కర్మాగారం మరియు విద్యుత్ సంస్థలు లాంటి అనేక ఇండస్ట్రీలతో కలిసిఉన్న జిల్లా ప్రాంతం అనేకరకలుగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని అలాగే రాష్ట్రానికి ఎక్కువ ఆదాయాన్ని చేకూరుస్తున్న జిల్లాలో పెద్దపల్లి జిల్లా కూడా ప్రధానమైనది. ఇప్పటికే గజ్వేల్ నుండి పోటీ చేసిన కేసీఆర్ నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. దానివిదంగానే పెద్దపల్లి నుండి పోటీ చేస్తే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి లో ముందు ఉంటుందని అన్నారు. అలాగే జిల్లాలో అత్యధిక జనాభా లో ఎస్సి ఎస్టీ ఓటు బ్యాంకు ఎక్కువ శాతం ఉన్న జిల్లా పెద్దపల్లి జిల్లా అని దీని ద్వారా ఎస్సి,ఎస్టీ వర్గాలకు ప్రయోజనం చేకూరుతదని వారు తెలియజేసారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కామారెడ్డి జిల్లా:జులై23(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలకు చెందిన బీఏ 2012- 2015 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఇంటర్నేషనల్ హెూటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన లెక్చరర్ లను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారికి మరమ్మతులు చేయించిన బీఆర్ఎస్ యూత్ నాయకులు



అశ్వాపురం, జులై 23:(వాయిస్ టుడే న్యూస్): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం నుండి గొందిగూడెం వెళ్లే రహదారి గత వారం రోజులగా కురుస్తున్న వర్షాలకు బురదతో గుంతలుగా ఏర్పడి వాహనదారులకు, విద్యార్థులకు, గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందిగా ఉండడంతో గమనించిన బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం తాత్కాలికముగా మట్టి పోసి బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపురం గొందిగూడెం, తుమ్మలచెరువు, మొండికుంట వరకు బీటి రహదారిని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మంజూరు చేయించడం జరిగిందని, ఎడతెరిపి లేని వర్షాల వలన రోడ్డు పనులు కొంత ఆలస్యం జరుగుతుందని, త్వరలోనే ఈ రహదారి పనులు ప్రారంభం అవుతాయని,కొందరు కావాలనే ఈ రోడ్డు గురుంచి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి కిరణ్, కమ్మ శేషగిరి, కరకపల్లి డేవిడ్, జెన్ని రాజశేఖర్, వల్లెపోగు సాంబశివరావు , కాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లోకి వలసల జోరు

## మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన ఎలబోతారం గ్రామానికి చెందిన యూత్ నాయకులు

కరీంనగర్ టౌన్, జూలై 23 ( వాయిస్ టుడే): పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి , సంక్షేమం కార్యక్రమాలను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు తమ కార్యకర్తలతో కలిసి మూకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ మంత్రి మీ సేవా కార్యాలయంలో కరీంనగర్ రూరల్ మండలం ఎలా పోతారు గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ లో చేరారు. పార్టీ లో చేరిన వారికి మంత్రి గంగుల కమలాకర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల వరకు ప్రజలంతా ఒక్కటై మళ్లీ బిఆర్ఎస్‌కు ఏకపక్ష తీర్పు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి,, నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, సుంకిశాల సంపత్ రావు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా బిఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్, జూలై 23( వాయిస్ టుడే): భారతీయ మజ్దూర్ సంఘ (బి ఎం ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ లోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. టవర్ సర్కిల్ కూడలిలో, ఇండస్ట్రియల్ పార్క్ వద్ద జిల్లా కన్వీనర్ పప్పుల సురేష్, కోకన్వీనర్ పసుల శ్రవణ్ ఆధ్వర్యంలో బి ఎం ఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పప్పుల సురేష్ మాట్లాడుతూ బి ఎం ఎస్ స్థాపన మరియు ఆవశ్యకతను వివరించారు. 1955 జూలై23 న ఆవిర్భావం జరిగిన నుండి బి ఎం ఎస్ అలుపులేని పోరాటాలు చేస్తుందన్నారు. కొకన్వీనర్ పసుల శ్రవణ్ మాట్లాడుతూ కార్మికులకు సమస్యలు వస్తే బి ఎం స్ కార్మికునికి వెన్నంటి ఉంటుందన్నారు.గంగాధరలో రేణిగుంట శంకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో గిన్నె శ్రీనివాస్, నక్క అరుణ్, ఎం డి సుల్తాన్, ఆకుల తిరుపతి, రమణయ్య, శ్రీనివాస్ మహిళా కార్మికులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్ రూపాయలు 4016కు పెంపు

## సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు జీవో జారీ



దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ జూలై 23: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని దేశానికి ఆదర్శంగా మానవ కోణంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పాలంలో తెలంగాణ రాష్ట్రం మరోచరిత్రక ఘటానికి వేదికగా నిలిచింది, ఆసరా అవసరమైన దివ్యాంగులకు నేనున్నానంటూ ఆర్థిక భరోసాగా అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరింతగా పెంచింది మేరకు దివ్యాంగుల పింఛన్ ను 1,000 పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ప్రతినెల రూ 3,016 పెన్షన్ అందుకుంటున్న దివ్యాంగులు ఈ పెంపుతో రూ.4016 పెన్షన్ అందుకోబోతున్నారు మంచిర్యాల సభ వేదికగా దివ్యాంగుల పింఛను పెంచబోతున్నట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్ సంబంధిత ఫైల్పు ఆమోదించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదా చేగుంట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఊరడి యాదగిరి అన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 24 జూలై 2023

## ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు



కరీంనగర్ జూలై 23(వాయిస్ టుడే )నగరంలోని స్థానిక ఖాన్ పురలో గల న్యూ కేంబ్రిడ్జ్ పాఠశాల ఆవరణలో గంగుల యువసేన మైనార్టీ అధ్యక్షుడు ఎండీ సర్వర్, న్యూ జెమినీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రీటౌన్ సీఐ శ్రీనివాస్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సర్వర్ ను సీఐ శ్రీనివాస్ అభినందించారు. అనంతరం డాక్టర్ షోయబుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి ఉందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులు రాకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.నగరంలోని స్థానిక ఖాన్ పురలో గల న్యూ కేంబ్రిడ్జ్ పాఠశాల ఆవరణలో గంగుల యువసేన మైనార్టీ అధ్యక్షుడు ఎండీ సర్వర్, న్యూ జెమినీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రీటౌన్ సీఐ శ్రీనివాస్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సర్వర్ ను సీఐ శ్రీనివాస్ అభినందించారు. అనంతరం డాక్టర్ షోయబుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి ఉందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులు రాకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గంగులను కలిసిన కొత్తపల్లి ఎస్ఐ



కరీంనగర్ జూలై 23(వాయిస్ టుడే )కొత్తపల్లి ఎస్ఐగా డి.చంద్రశేఖర్ ను బదిలీ చేస్తూ కరీంనగర్ సీపీ ఎల్.సుబ్బారాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఎస్ఐకు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే కొత్తపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ..విధులను బాధ్యతాయుతంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మల్లయ్య మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన ప్రభుత్వ విప్ రేగా

అశ్వాపురం, జులై 23: (వాయిస్ టుడే న్యూస్ ): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని జగ్గారం గ్రామాని కి చెందిన ప్రముఖ బిల్డింగ్ మేస్త్రి బారీ మల్లయ్య అనారోగ్యంతో ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి మల్లయ్య బౌతిక దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, వెన్న అశోక్ కుమార్, సున్నం రాంబాబు, చిలక వెంకటరామయ్య, లంకెల రమేష్, జూపల్లి కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చెప్యాల గ్రామ పద్మశాలి యువజన సంఘం అధ్యక్ష, కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కొడిమ్యాల(వాయిస్ టుడే): మండల కేంద్రంలోని చెప్యాల గ్రామ పద్మశాలి సేవా సంఘ భవనంలో నూతనంగా ఎన్నికైన చెప్యాల గ్రామ పద్మశాలి యువజన సంఘం అధ్యక్ష, కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం మండల యువజన సంఘం అధ్యక్షులు మార్గం చిరంజీవి సమక్షంలో చేయడం జరిగింది. చెప్యాల గ్రామ పద్మశాలి యువజన సంఘం గౌరవధ్యక్షులు వడ్లకొండ బుచ్చి రాములు, చెప్యాల గ్రామ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోనె మధుసూదన్, ఉపాధ్యక్షులు అడిగొప్పుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ తిరుపతి, కోశాధికారి అడిగొప్పుల తులసిరాం లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. కొడిమ్యాల అధ్యక్షులు చెన్న దేవేందర్ మాట్లాడుతూ అందరూ కలిసి ఐక్యంగా అన్నదమ్ములుగా కలిసిమెలిసి పనిచేయాలని అప్పుడే ఏ పనైనా విజయం సాధించగలుగుతాం. పద్మశాలి యువత ఒక ఉనికి తేవాలని ప్రతి సభ్యుడు పార్టీలకతీతంగా ముందుకు సాగాలని మన పద్మశాలి ఐక్యత చాటి మన రాష్ట్రంలో చరిత్ర సృష్టించాలని పద్మశాలి యువతకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడిమ్యాల మండల అధ్యక్షులు గాజుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు వడ్లకొండ బుచ్చి రాములు, కొడిమ్యాల మండల యువజన అధ్యక్షులు మార్గం చిరంజీవి కొడిమ్యాల మేజర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్, కోశాధికారి గాలిపెల్లి రాజు, ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, కొండ లక్ష్మణ్, చెప్యాల గ్రామ యువజన సంఘం మరియు కార్యవర్గ సభ్యులు, కుల భాందవులు తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో బోనాల పండుగ

### శ్రీ పోచమ్మ సన్నిధిలో స్థానిక కార్పొరేటర్ - కొత్త చందర్ గౌడ్

### ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



బోడుప్పల్, చెంగిచెర్ల, జులై 23(వాయిస్ టుడే ):ఈ రోజు బోడుప్పల్ నగరపాలక సంస్థ యందు గల చెంగిచెర్ల లో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ మాత్యులు చామకూర మల్లారెడ్డి విచ్చేసి శ్రీ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మంత్రి మల్లారెడ్డి కి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా శాలువాతో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త విక్రమ్ గౌడ్, కో, ఆప్షన్ సభ్యులు, జహంగీర్, వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన రామాలయ నిర్మాణానికి విరాళం ప్రకటించిన బాణాల బ్రదర్స్



అశ్వాపురం జులై 23: (వాయిస్ టుడే న్యూస్): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో నిర్మిస్తున్న సీతారామచంద్రస్వామి నూతన ఆలయ నిర్మాణమునకు ఆదివారం బాణాల బుచ్చి రెడ్డి, సత్తి రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు అటవీశాఖ వైల్డ్ లైఫ్ రేంజర్ బాణాల శ్రీనివాసరెడ్డి , బిపిఎల్ ఉద్యోగస్తులు బాణాల సతీష్ రెడ్డి రూ 1,11,116 విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



చిగురుమామిడి (వాయిస్ టుడే): సల్లంగా చూడు పోచమ్మ తల్లి అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.యాదవ సంఘం అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ప్రతి గడప నుండి తీసుకొని డప్పు చప్పుళ్ళు శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమాలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన కుల బంధువులందరికీ అధ్యక్షుడు సంపత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఐక్యతతో యాదవ సంఘాన్ని మరింత అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నక్క ఓదెలు యాదవ్,ఉపాధ్యక్షుడు చందబోయిన ఎల్లయ్య, సహాయ కార్యదర్శి నక్క రాజేందర్,డైరెక్టర్లు చందబోయిన శ్రీనివాస్,చందబోయిన పరశురాములు, చందబోయిన రాజు,మాజీ ఉపసర్పంచ్ చందబోయిన బాలయ్య,సంఘం సభ్యులు శ్రీనివాస్,ఎల్లయ్య,కనుకయ్య, మల్లయ్య,లక్ష్మణ్,చంద్రయ్య,జీల రేవంత్, హరీష్, అఖిల్, అనిల్, నక్క ఓదెల్,మల్లయ్య,హరీష్, వెంకయ్య,నాగరాజు, కొమురయ్య, మండల నాగయ్య, జీల మల్లయ్య, చందబోయిన లస్మయ్య,కన్నబోయిన కిరణ్,జిల్లా కుమార్, చందబోయిన రేవంత్, కనకయ్య, రాజు,ఐలయ్య,సంపత్, పాల్గొన్నారు.

## నిరుపేద దళిత మహిళకు ఆదుకున్న దళిత నాయకులు



జూబ్లీహిల్స్ 23 జులై( వాయిస్ టుడే): బోరబండ డివిజన్ బీకర్ సెక్షన్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై పూలమాలలు వేసి దళిత నాయకులు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ యువజన సంఘము సభ్యురాలు మరియు బి ఆర్ ఎస్ పార్టీ బోరబండ డివిజన్ కార్యకర్త అంబెడ్కర్ వారసురాలు రాజేశ్వరి కు రెండు నెలల క్రితం బైక్ పై వెళుతుండగా ప్రమాదవాశాత్తు బైక్ పై నుండి క్రింద పడడం వలన గాయాలు కావడం జరిగింది. వాళ్ళ బాధ తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ విజయ్ కుమార్ దృష్టికి తీసుకుపోతే వాళ్లకు తోచిన సహాయం రాజేశ్వరి సహాయం చేయడం జరిగింది. మరియు బోరబండ డివిజన్ అంబెడ్కర్ సర్కిల్ వీకర్ సెక్షన్ లో ప్రతి ఆదివారం నిర్వహించే లిపుష్పంజలి కార్యక్రమంలో పాల్గొనే బోరబండ డివిజన్ లిడాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ యువజన సంఘము సభ్యులు అందరు రాజేశ్వరి అక్కకు మాకు తోచిన సహాయం చేస్తామని అందరు కలసి 5,600 రూపాయలు జమ చేయడం జరిగింది. డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ యువజన సంఘము సభ్యులు ఇచ్చిన చందా డబ్బులతో లిరోజు వారి నిత్యవసర సరుకులు పార్టీ బోరబండ డివిజన్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ అన్న గారి చేతులమీద రాజేశ్వరి అక్కకు అందజేయడం జరిగింది.

## నూతనంగా వచ్చిన ఏసీబీ సురేందర్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే ): సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రవి పి ఎస్ ఎస్ సి చైర్మన్ కైలాస్ బి ఆర్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెలు ఎల్లారెడ్డి చిట్టాపూర్ సర్పంచి పోతనక రాజయ్య బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మూర్తి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున ఎ సి బి సురేందర్ రెడ్డి నీ కలసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు చెప్పడం జరిగిందిద.

## తౌర్య నాయక్ మరణం తీరని లోటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మామిడి మోహన్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 21, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం నార్సింగ్ మండల పార్టీ అధ్యక్షుడు చైర్మన్ తౌర్య నాయక్ అకాల మరణం తనను ఎంతో కలచి వేసింది అని అలాంటి మంచి మనిషి దూరం కావడం చాలా దూర దృష్టి కరమని ఆదివారం దుబ్బాక బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నార్సింగ్ మండలంలోని వల్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తౌర్య నా యొక్క పాటు ఆయన చిన్న కుమారుడు అక్కడికక్కడే మరణించడం జరిగింది తౌర్య నాయక్ నిరుపేద కుటుంబంలో పుట్టి స్వయం కృషితో ఉన్నత స్థాయికి ఎదిగింది అన్నారు ఆయన అకాల మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీరనిలోటు అన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కోదాడ జూలై 23 (వాయిస్ టుడే) ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు పెన్షన్ వెయ్యి రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 750 రూపాయల పెన్షన్ ను కొంతమందికే ఇచ్చి వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ 3,016 రూపాయలు చేసి నేడు అదే పెన్షన్ ను వెయ్యి రూపాయలు పెంచి 4,016 రూపాయల కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కి దక్కిందన్నారు.ఒక కుటుంబంలో ఎంత మంది దివ్యాంగులు ఉంటే అంత మందికి పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు దళిత బంధు పథకం ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ కల్పిస్తు వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు దివ్యాంగుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో దివ్యాంగులు బి ఆర్ ఎస్ పార్టీకి అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం పాండు, వంటి పులి రమా శ్రీనివాస్, దేవమని,మేదర లలిత,కాళిదాసు వెంకటరత్నం, మౌలానా, బత్తుల ఉపేందర్, గట్ల కోటేశ్వరరావు, కుడుముల సైదులు, కుక్క డపు బాబు, షేక్ రహీం, సంగిశెట్టి గోపాల్, సిద్ధల రాంబాబు, రాజు, గొర్రె ముచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



దుబ్బాక (వాయిస్ టుడే ): విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను మెమరీస్ కునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరవలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం చీకోడ్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో 1983 -84 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 40 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాతో ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడి పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు తమ విద్య వైవాహిక ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరినొకరు చెప్పుకుంటూ సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనంద ఉత్సవాలతో గడిపారు. అనంతరం T. పద్మకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులు గన్నే బాల్ రెడ్డి. జిందం అంజయ్య జోగన్న గారి నరసింహారెడ్డి సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి మెరుగు మల్లేశం పూర్వ విద్యార్థులు కొండపాక డాక్టర్ కృష్ణమ్మ చార్యులు బి, శ్రీనివాస్ సిహెచ్ శ్రీనివాస్, ఎల్, రామ్ రెడ్డి ,ఎస్ శ్రీనివాస్, బి, విశ్వనాథం, దుర్గా దాస్ పోచయ్య శంకర్ ,ఎం స్వరూప, ఎస్ ,కమల, పద్మ జి జగదీశ్వర్ ఎం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు రుణమాఫీ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చందిరి సంజీవరెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ జూలై 23, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చంద్రి సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన ఘనత, ఇందిరమ్మ ఇల్లు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని 24 గంటల కరెంటు అని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను సబ్ స్టేషన్లో లాంగ్ బుక్కులు పరిశీలిస్తే 8 గంటలకు అంటే ఎక్కువ త్రీఫేస్ కరెంటు ఇస్తలేదని ప్రజలను మోసం చేస్తున్న పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు రైతులను నత్తింత ముంచిన ఈ బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని ఈ సందర్భంగా తెలిపారు రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన నా ప్రభుత్వం ఇంతవరకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అని రైతుల యొక్క గోస ఎవరికి రావద్దని రుణమాఫీ అని గద్దెనెక్కిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు దాటిన తర్వాత కూడా రుణమాఫీ చేయని ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు గడచిన వారం రోజుల నుండి విపరీతమైన వర్షాలు కురుస్తుంటే పట్టించుకోని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని సంజీవరెడ్డి ఎద్దేవా చేశారు వర్షాలకు ఇల్లు కూలిపోతుంటే నష్టపరిహారం ఇప్పించాలని అన్ని రకాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి పేదలకు సేవ చేస్తుందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ దేవత. తెలంగాణ ఇవ్వకుంటే ఈ ప్రభుత్వాలు ఎక్కడివి రైతులకు రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దుబ్బాక నియోజకవర్గం లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఈ సందర్భంగా జోస్యం చెప్పారు.